

బీఆర్ఎస్ పార్టీపై బురద చల్లడం నీచ రాజకీయాలకు నిదర్శనం


# అఖండ భూమి

AKANDA BHOOMI TELUGU DAILY

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య సంచలన దినపత్రిక




జగన్‌రెడ్డిని సీమ నుంచి వెలివేయాలి


ప్రచురణ : కర్నూలు,ఆంధ్రప్రదేశ్ సంపుటి : 04 సంచిక : 21 ఎడిటర్ : ఎం ఈశ్వరయ్య పేజిలు : 08 మంగళవారం 17-03-2026 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,


## భారీ ఎన్‌కౌంటర్.. పాక్ ఉగ్రవాది హతం



విధి నిర్వహణలో జేసీవో వీరమరణం

ఒక పాక్ ఉగ్రవాదిని భద్రతా దళాలు మట్టుబెట్టాయి

## నాలుగు రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలకు మోగిన నగారా.. తక్షణమే అమల్లోకి కోడ్.. మే 4న ఫలితాల వెల్లడి



మొత్తంగా 824 అసెంబ్లీ స్థానాలకు ఎన్నికలు

ఈ మేరకు కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసింది

ఎన్నికల షెడ్యూల్ విడుదలతో తక్షణమే ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది

అస్సాం, కేరళ, పుదుచ్చేరిల్లో ఏప్రిల్ 9న పోలింగ్

## నోటిఫికేషన్‌కు ముందు మమతా బెనర్జీ కీలక నిర్ణయం..



### పెండింగ్ డీఏ విడుదల

ప్రభుత్వ ఉద్యోగులకు పెండింగ్ డీఏ బకాయిలు విడుదల చేయాలని నిర్ణయం

ప్రభుత్వ ఉద్యోగులకు, పెన్షనర్లకు మేలు జరుగుతుందని అభిప్రాయపడ్డారు

## కేసీఆర్‌ది అభివృద్ధి అయితే రేవంత్‌ది విధ్వంసం.. హరీశ్‌రావు ఫైర్

- బుల్డోజర్లతో ఇండ్లను కూల్చడమే పనిగా పెట్టుకున్నాడని తెలిపారు
- కాంగ్రెస్ వచ్చాక ప్రజలందరూ ఇబ్బందుల్లోనే ఉన్నారు
- రంజాన్ తోఫా పంపిణీ కార్యక్రమంలో హరీశ్‌రావు పాల్గొన్నారు
- రేవంత్ రెడ్డి జూనియర్ యోగి అయిపోయాడని హరీశ్‌రావు విమర్శలు
- ఈ రెండున్నర సంవత్సరాల్లో ఒక్క మంచి పనైనా చేశారా అని ప్రశ్నించారు



హైదరాబాద్: కేసీఆర్‌ది అభివృద్ధి అయితే రేవంత్ రెడ్డిది విధ్వంసమని బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు విమర్శించారు. బుల్డోజర్లతో ఇండ్లను కూల్చడమే పనిగా పెట్టుకున్నాడని తెలిపారు. కాంగ్రెస్ వచ్చాక ప్రజలందరూ ఇబ్బందుల్లోనే ఉన్నారని పేర్కొన్నారు. హైదరాబాద్ ముషీరాబాద్ బోలక్‌పూర్‌లోని అంజుమన్ గర్ల్స్ హైస్కూల్‌లో నిర్వహించిన

# డ్రగ్స్ టెస్టుకు నేను సిద్ధం...

## - కాంగ్రెస్ సవాల్ స్వీకరించిన కేటీఆర్

- డ్రగ్స్ కేసును అడ్డం పెట్టుకుని బీఆర్ఎస్ పార్టీపై బురద చల్లడం నీచ రాజకీయాలకు నిదర్శనం
- డ్రగ్స్ వాడేవారు ఎవరైనా, ఏ పార్టీకి చెందినవారైనా చట్ట ప్రకారం కఠినంగా శిక్షించాలని స్పష్టం చేశారు
- మనమే ఉదాహరణగా నిలుద్దాం" అని కేటీఆర్ 'ఎక్స్'లో పోస్ట్ చేశారు
- ప్రతీ డ్రగ్స్ కేసులోకి అనవసరంగా తన పేరును లాగితే చట్టపరమైన నోటీసులతో స్పందించాల్సి ఉంటుంది



అన్ని రాజకీయ పార్టీలకు చెందిన ప్రజాప్రతినిధులు ఈ పరీక్ష చేయించుకోవాలన్న మహేశ్ కుమార్ గౌడ్ సూచనను స్వాగతిస్తున్నాను

హైదరాబాద్: బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తాను డ్రగ్స్ టెస్టుకు సిద్ధంగా ఉన్నానని ఆదివారం ప్రకటించారు. మొయినాబాద్ ఫామ్‌హౌస్‌లో జరిగిన డ్రగ్స్ పార్టీ వ్యవహారంలో కాంగ్రెస్ నేతలు విసిరిన సవాల్‌ను ఆయన స్వీకరించారు. డ్రగ్స్ వాడేవారు ఎవరైనా, ఏ పార్టీకి చెందినవారైనా చట్ట ప్రకారం కఠినంగా శిక్షించాలని స్పష్టం చేశారు.

## 'కాన్షీరామ్‌కు భారతరత్న ఇవ్వాలి'.. ప్రధాని మోదీకి రాహుల్‌గాంధీ లేఖ

ద్యమాల ద్వారా బహుజనుల్లో, పేదల్లో రాజకీయ చైతన్యం నింపారని తెలిపారు

ప్రతి భారతీయుడికి రాజ్యాంగం సమానత్వం, గౌరవం, భాగస్వామ్యం కల్పించింది

2027లో యూపీ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో..

కాన్షీరామ్‌కు భారతరత్న ప్రకటించడం ఆయన దేశానికి చేసిన సేవలకు దక్కే నిజమైన గౌరవం



## నెతన్యాహును వెంటాడి చంపుతాం



ఇంటర్నెట్ డెస్క్: ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు గత కొంతకాలంగా బహిరంగ కార్యక్రమాల్లో కనిపించకపోవడంతో రకరకాల వదంతులు బయలుదేరాయి. ఈ నేపథ్యంలో ఆదివారం ఇరానియన్ రెవల్యూషనరీ గార్డ్స్ ఘాటు హెచ్చరిక చేసింది. నెతన్యాహు బతికి ఉన్నట్టే అయితే ఆయనను వెంటాడి మరీ అంతమొందిస్తామని హెచ్చరించింది.



### డ్రగ్స్ పార్టీలో పట్టుబడిన ఏలూరు ఎంపీ...

## టీడీపీపై షర్మిల ఫైర్

అమరావతి: ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల, ఏలూరు టీడీపీ ఎంపీ పుట్టా మహేశ్ కుమార్ యాదవ్ వ్యవహారంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మొయినాబాద్ ఫామ్‌హౌస్‌లో జరిగిన డ్రగ్స్ పార్టీలో టీడీపీ ఎంపీ పట్టుబడటం సిగ్గుచేటని విమర్శించారు. అతడిపై తక్షణమే అనర్హత వేటు వేయాలని, తెలుగుదేశం పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని ఆమె డిమాండ్ చేశారు.

## ఏలూరు ఎంపీ పుట్టా మహేశ్‌పై చంద్రబాబు సీరియస్... నోటీసులు ఇవ్వాలని పల్లాకు ఆదేశం!



పుట్టా మహేశ్ నుంచి వివరణ కోరుతూ షోకాజ్ నోటీసులు జారీ చేయాలని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు

ఈ ఘటనపై పార్టీపరంగా కఠిన చర్యలు ఉంటాయనే సంకేతాలు

# ఏపీలో నేటి నుండి "రైతన్న మీ కోసం".. చంద్రబాబు ఆదేశం!

రైతులకు అవగాహనా కార్యక్రమం రైతు సేవా కేంద్రం పరిధిలో కార్యక్రమాలు రైతాంగ సంక్షేమానికి ఏపీ సర్కార్ పెద్దపీట



అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రైతాంగ సంక్షేమం కోసం రైతులకు అవగాహన కల్పించడం కోసం మార్చి 16వ తేదీ నుండి 22వ తేదీ వరకు రైతులకు మద్దతుగా రైతన్న మీకోసం కార్యక్రమాన్ని నిర్వహించడానికి ఏపీ ప్రభుత్వం నిర్ణయించింది. వ్యవసాయ అభివృద్ధికి ఊతమిచ్చే పంచ సూత్రాలతో పాటు అగ్రి టెక్, డీప్ టెక్ ద్వారా సాగు విధానాలపై రైతులకు ఈ కార్యక్రమంలో అవగాహన కల్పించనున్నారు.

రైతులకు అవగాహనా కార్యక్రమం

ఏపీ సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం ప్రత్తిపాడు అసెంబ్లీ నియోజకవర్గంలో ప్రారంభమవుతుందని తెలుస్తోంది. రైతు సమస్యలను నేరుగా తెలుసుకొని పరిష్కరించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని రూపొందించారు. ఏపీలోని రైతులు ఎన్నో నేపథ్యంలో ముందస్తు అంచనా ప్రకారం ప్రాంతాలవారీగా వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా ఈ అవగాహన కార్యక్రమంలో సూచనలు పొందనున్నారు.

## పార్లమెంట్ మెట్లపై టీ, పకోడీ.. రాహుల్ గాంధీకి ఆ మాత్రం తెలియదా - అమిత్ షా ఆగ్రహం



రాహుల్ గాంధీ పార్లమెంట్ మెట్లపై నిలబడి టీ, పకోడీ తీసుకోవడంపై అమిత్ షా ఆగ్రహం వ్యక్తం

పార్లమెంట్ అనేది చాలా పవిత్ర స్థలమని, అల్పాహారం ఎక్కడ తీసుకోవాలో కూడా రాహుల్‌కు తెలియదా

అనంతరం ప్రసంగిస్తూ రాష్ట్రంలో కాంగ్రెస్ గత పాలనపై విమర్శలు గుప్పించారు

## డ్రగ్స్ పార్టీలో పట్టుబడిన పుట్టా మహేశ్‌కు ఎంపీగా ఉండే అర్హత లేదు - కాకాణి గోవర్ధన్ రెడ్డి



- పుట్టా మహేశ్‌ను రక్షించడానికి స్వయంగా ముఖ్యమంత్రి చంద్రబాబే రంగంలోకి దిగారు
- డ్రగ్స్ మాఫియాను ఆయనే పెంచి పోషిస్తున్నారని ఆరోపించారు.
- సామాన్యుడికి ఒక రూల్, ప్రజాప్రతినిధికి మరో రూల్ ఉండకూడదు

అఖండ భూమి

మంగళవారం 17-03-2026

# భారీ ఎన్‌కౌంటర్.. పాక్ ఉగ్రవాది హతం

శ్రీనగర్: జమ్ముకశ్మీర్‌లోని నియంత్రణ రేఖ వద్ద భారత సైన్యం మరోసారి తన శౌర్యాన్ని చూపింది. బారాముల్లా జిల్లా ఉరి సెక్టార్‌లోకి చొరబడేందుకు ప్రయత్నించిన ఒక పాక్ ఉగ్రవాదిని భద్రతా దళాలు మట్టుబెట్టాయి. శనివారం అర్ధరాత్రి దాటిన తర్వాత జరిగిన ఈ ఆపరేషన్‌లో భారత ఆర్మీ, జమ్ముకశ్మీర్ పోలీసులు కలిసి ఉగ్రవాదుల కుట్రను భగ్నం చేశారు.

అసలేం జరిగిందంటే?

ఉరి సెక్టార్‌లోని బుచ్చార్ ప్రాంతం గుండా ఉగ్రవాదులు సరిహద్దు దాటేందుకు ప్రయత్నిస్తున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. దీంతో రంగంలోకి దిగిన సైన్యం, మార్చి 14-15 మధ్య రాత్రి ఆ ప్రాంతంలో గాలింపు చేపట్టింది. ఈ క్రమంలో పొదల్లో నక్కిన ఉగ్రవాదుల కదలికలను గమనించిన జవాన్లు వారిని హెచ్చరించారు. భద్రతా దళాలపై ఉగ్రవాదులు విచక్షణారహితంగా కాల్పులు జరపగా, ఎదురుకాల్పుల్లో ఒక పాక్ ఉగ్రవాది హతమయ్యాడు. ఘటనా స్థలం నుంచి ఏకే రైఫిల్, పిస్టల్స్, భారీగా మందుగుండు సామాగ్రిని భద్రతా దళాలు స్వాధీనం చేసుకున్నారు. ఆ ప్రాంతంలో ఇంకా ఎవరైనా నక్కి ఉన్నారేమోనన్న అనుమానంతో గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి.

విధి నిర్వహణలో జేసీవో వీరమరణం

మరోవైపు పూంచ్ జిల్లాలో చేపట్టిన 'ఆపరేషన్ షేరీ కలాన్'లో ఒక విషాదం చోటుచేసుకుంది. అత్యంత కఠినమైన భౌగోళిక పరిస్థితుల్లో విధి నిర్వహణలో ఉన్న జూనియర్ కమిషన్డ్ ఆఫీసర్ సుబేదార్ సందీప్ కుమార్ ధాకా ప్రమాదవశాత్తు జారి పడిపోయారు. వెంటనే ఆయనను పోతాలోని మిలిటరీ ఆస్పత్రికి తరలించినప్పటికీ, చికిత్స పొందుతూ ఆయన వీరమరణం పొందారు. దేశం కోసం ప్రాణాలర్పించిన ఈ ధీర జవానుకు వైట్ నైట్ కోర్ప్స్ ఘన నివాళులు అర్పించింది.

# నాలుగు రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలకు మోగిన నగారా.. తక్షణమే అమల్లోకి కోడ్.. మే 4న ఫలితాల వెల్లడి

ఢిల్లీ: దేశంలో నాలుగు రాష్ట్రాలు, ఒక కేంద్రపాలిత ప్రాంతంలో అసెంబ్లీ ఎన్నికల కు నగారా మోగింది. తమిళనాడు, పశ్చిమ బెంగాల్, కేరళ, అస్సాం రాష్ట్రాలతోపాటు కేంద్రపాలిత ప్రాంతం పుదుచ్చేరిలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. మొత్తంగా 824 అసెంబ్లీ స్థానాలకు ఎన్నికలు నిర్వహించనున్నారు. ఈ మేరకు కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసింది. ఎన్నికల షెడ్యూల్ విడుదలతో తక్షణమే ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది. ఈసీ వెల్లడించిన షెడ్యూల్ ప్రకారం.. అస్సాం, కేరళ, పుదుచ్చేరిల్లో ఏప్రిల్ 9న పోలింగ్ జరుగనుంది. తమిళనాడులో ఏప్రిల్ 23న పోలింగ్ నిర్వహించనున్నారు. ఇక పశ్చిమబెంగాల్ రెండు విడుతల్లో పోలింగ్ నిర్వహించనున్నారు. తొలి విడుత పోలింగ్ ఏప్రిల్ 23న, రెండో విడుత పోలింగ్ ఏప్రిల్ 29న జరుగనుంది. మే 4న నాలుగు రాష్ట్రాలతోపాటు పుదుచ్చేరిలో అసెంబ్లీ ఎన్నికల ఓట్లను లెక్కించి ఫలితాలను వెల్లడించనున్నారు. నాలుగు రాష్ట్రాలతోపాటు పుదుచ్చేరిలో శాసనసభల పదవీకాలం మే, జూన్‌ల నెలల్లో వేర్వేరు తేదీల్లో ముగియనుంది. ఆయా రాష్ట్రాల్లో ఇప్పటికే ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను కూడా ఈసీ పూర్తిచేసింది. క్షేత్ర స్థాయి పరిస్థితులను పర్యవేక్షించేందుకు ఆయా రాష్ట్రాల్లో పర్యటించింది. కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్‌కుమార్, కమిషనర్లు సుఖ్‌బీర్ సింగ్ సంధూ, వివేక్ జోషీలు షెడ్యూల్ ప్రకటించారు. నాలుగు రాష్ట్రాలు, ఒక కేంద్రపాలిత ప్రాంతంలో కలిపి మొత్తం 824 అసెంబ్లీ స్థానాలకు పోలింగ్ జరుగనుంది. అందులో తమిళనాడులో 234, పశ్చిమబెంగాల్‌లో 294, కేరళలో 140, అస్సాంలో 126, పుదుచ్చేరిలో 30 అసెంబ్లీ స్థానాలు ఉన్నాయి. ఇక మొత్తం 17.4 కోట్ల మంది ఓటర్లు ఈ ఎన్నికల్లో తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఈ ఎన్నికల కోసం 2.19 కోట్ల పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఎన్నికల నిర్వహణ విధుల్లో మొత్తం 25 లక్షల మంది అధికారులు పాల్గొననున్నారు.

# నోటిఫికేషన్‌కు ముందు మమతా బెనర్జీ కీలక నిర్ణయం.. పెండింగ్ డీఏ విడుదల

ఢిల్లీ: పశ్చిమ బెంగాల్ సహా నాలుగు రాష్ట్రాలు, ఒక కేంద్రపాలిత ప్రాంతానికి ఆదివారం ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన సంగతి తెలిసిందే. అయితే, ఈ నోటిఫికేషన్ విడుదలవ్వడానికి కొన్ని గంటల ముందు పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ కీలక నిర్ణయం తీసుకున్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు పెండింగ్ డీఏ బకాయిలు విడుదల చేయాలని నిర్ణయించారు. ఇప్పటికే దీనికి సంబంధించిన ప్రక్రియ మొదలైనట్లు మమతా బెనర్జీ వెల్లడించారు. దీనివల్ల ప్రభుత్వ ఉద్యోగులకు, పెన్షనర్లకు మేలు జరుగుతుందని అభిప్రాయపడ్డారు. విద్యా సంస్థల్లోని టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్, పంచాయతీలు, మున్సిపల్ సంస్థలు, ఇతర సంస్థల ఉద్యోగులకు ఈ డీఏ విడుదల వర్తిస్తుంది. ఈ నెల నుంచే ఉద్యోగులకు డీఏ అందుతుంది. మరోవైపు రాష్ట్రంలోని పురోహితులకు, మసీదుల్లోని ముయెజ్జిన్‌లకు అందిస్తున్న గౌరవ వేతనాన్ని కూడా పెంచారు. ప్రస్తుతం అందిస్తున్న రూ.1,500కు అదనంగా మరో రూ.500 అందించనున్నట్లు తెలిపారు. ఇకపై వారికి రూ.2,000 గౌరవ వేతనం అందుతుంది. ఈ పెంపుపై ప్రభుత్వానికి వారు చేసిన విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు మమత తెలిపారు. అయితే, ఈ నిర్ణయాల్ని మమత.. ఎన్నికల నోటిఫికేషన్ వెలువడటానికి కొన్ని గంటల ముందు తీసుకోవడం విశేషం. వీటికి సంబంధించిన ఆదేశాలు జారీ అవ్వడం, ఆర్థిక శాఖ ఆమోదం తెలపడం, ఈ ప్రక్రియ మొదలవ్వడం జరిగిపోయింది. దీంతో ఈ నిర్ణయాలపై ఎన్నికల నోటిఫికేషన్ ఎఫెక్ట్ పడదు. నోటిఫికేషన్ వచ్చిన తర్వాత మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఉంటుందనే సంగతి తెలిసిందే. ఈ కోడ్ అమలులో ఉండగా, ఇలా ప్రజలకు లబ్ధి చేకూర్చే నిర్ణయాలు తీసుకోకూడదు. అందుకే మమత ముందే అప్రమత్తమై నిర్ణయం తీసుకుంది. ఇది వచ్చే నెలలో జరగనున్న ఎన్నికల్లో తమ పార్టీకి మేలు చేస్తుందని మమత భావిస్తోంది. పశ్చిమ బెంగాల్‌లో రెండు దశల్లో ఎన్నికలు జరుగుతాయి. ఏప్రిల్ 23న తొలి దశ, ఏప్రిల్ 29న రెండో దశలో ఎన్నికలు నిర్వహిస్తారు. మే 4న ఫలితాలు వెల్లడవుతాయి. నోటిఫికేషన్ వెలువడటంతో ఇప్పటికే ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది.

# కేసీఆర్‌ది అభివృద్ధి అయితే రేవంత్‌ది విధ్వంసం.. హరీశ్‌రావు ఫైర్

మొదటి పేజి తరువాయి

హైదరాబాద్ ముషీరాబాద్ బోలక్‌పూర్‌లోని అంజుమన్ గర్ల్స్ హైస్కూల్‌లో నిర్వహించిన రంజాన్ తోఫా పంపిణీ కార్యక్రమంలో హరీశ్‌రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముఠా గోపాల్, మాజీ ఎమ్మెల్సీ సలీంతో కలిసి ముస్లిం మహిళలకు రేషన్ కిట్ అందజేశారు. అనంతరం మాట్లాడుతూ.. మైనారిటీ నాయకులు సలీం ఇప్పటివరకు 10వేల తోఫా కిట్లను పంపిణీ చేశారని తెలిపారు. కేసీఆర్ నిరుపేదల గురించి ఆలోచించి షాదీ ముబారక్ పథకంతో లక్ష రూపాయలను అందజేసేవారని గుర్తుచేశారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక షాదీ ముబారక్ అమలు కావడం లేదని పేర్కొన్నారు. ఈ రెండున్నర సంవత్సరాల్లో ఒక్క మంచి పనైనా చేశారా అని ప్రశ్నించారు. ఇమామ్ మోజమ్‌లకు వేతనం పెంచుతామన్నారని.. తులం బంగారం ఇస్తామని అన్నారని.. ఏ ఒక్కటీ ఇవ్వలేదని చెప్పారు. రెండున్నర సంవత్సరాల్లో ఒక్క ఇల్లు కట్టలేదు కానీ లక్ష ఇళ్లు కూల్చారని తెలిపారు. రేవంత్ రెడ్డి జూనియర్ యోగి అయిపోయాడని హరీశ్‌రావు విమర్శించారు. బుల్డోజర్లతో ఇండ్లను కూల్చడమే పనిగా పెట్టుకున్నాడని తెలిపారు. కేసీఆర్‌ది అభివృద్ధి అయితే రేవంత్ రెడ్డిది విధ్వంసమని అన్నారు. కేసీఆర్ వచ్చాక మంచినీటి ఇబ్బందులు పోయాయని.. కానీ మళ్లీ మంచినీటి ఇబ్బందులు పోయాయని తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత కేసీఆర్ కిట్ ఎందుకు మాయమైందని ప్రశ్నించారు. కరోనా సమయంలో కూడా ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూసుకున్న నాయకుడు కేసీఆర్ అని హరీశ్‌రావు తెలిపారు. మీ అందరి దయ వల్ల అల్లా దయవల్ల మళ్లీ కేసీఆర్ ముఖ్యమంత్రి కావాలని ఆకాంక్షించారు. మళ్లీ మంచి రోజులు రావాలని అన్నారు. రంజాన్ నెల పవిత్ర మాసమని.. ఏదైనా కోరుకుంటే జరుగుతుందని వ్యాఖ్యానించారు. నేడు ప్రపంచమంతా యుద్ధ వాతావరణం ఉందని తెలిపారు. సిలిండర్ దొరకడం లేదు.. నిత్యవసర ధరలు పెరిగిపోయాయని పేర్కొన్నారు. ప్రజలందరి ఇబ్బందులు తొలగిపోవాలని ప్రార్థించాలని సూచించారు. మళ్లీ అందరికీ మంచి రోజులు రావాలని కోరుకుందామని పేర్కొన్నారు.

# 'కాన్షీరామ్‌కు భారతరత్న ఇవ్వాలి'.. ప్రధాని మోదీకి రాహుల్‌గాంధీ లేఖ

ఢిల్లీ: బహుజన్ సమాజ్ పార్టీ వ్యవస్థాపకుడు కాన్షీరామ్ కు మరణానంతరం భారతరత్న పురస్కారం ప్రదానం చేయాలని ప్రధాని నరేంద్ర మోదీ ని లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ కోరారు. ఈ మేరకు ఆదివారం ఆయన ప్రధానికి లేఖ రాశారు. కాన్షీరామ్ జయంతిని పురస్కరించుకుని, ఆయన సేవలను స్మరించుకుంటూ ఈ విజ్ఞప్తి చేస్తున్నట్టు పేర్కొన్నారు. భారత రాజకీయాల స్వరూపాన్నే కాన్షీరామ్ మార్చారని రాహుల్‌గాంధీ తన లేఖలో కొనియాడారు. ఉద్యమాల ద్వారా బహుజనుల్లో, పేదల్లో రాజకీయ చైతన్యం నింపారని తెలిపారు. బహుజనుల ఓటు, గళం, ప్రాతినిధ్యం ఎంతో ముఖ్యమని గుర్తుచేశారని, ఈ దేశం అందరిదీ అని చాటిచెప్పారని వివరించారు. ఆయన కృషివల్లే ఎందరో అణగారిన వర్గాల ప్రజలు రాజకీయాలను న్యాయం, సమానత్వం సాధించే మార్గంగా చూడటం ప్రారంభించారని లేఖలో రాశారు. ప్రతి భారతీయుడికి రాజ్యాంగం సమానత్వం, గౌరవం, భాగస్వామ్యం కల్పించిందని, ఆ హామీలను సమాజంలో అట్టడుగున ఉన్నవారికి అందించేందుకు కాన్షీరామ్ తన జీవితాన్ని అంకితం చేశారని రాహుల్ కీర్తించారు. ఇటీవల లక్నోలో జరిగిన 'సామాజిక్ పరివర్తన్ దివస్' కార్యక్రమంలోనూ ఈ డిమాండ్‌కు బలమైన మద్దతు లభించిందని ప్రధానికి రాసిన లేఖలో ప్రస్తావించారు. 2027లో యూపీ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో.. రాహుల్ ఈ అంశాన్ని లేవనెత్తడం రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది. కాన్షీరామ్‌కు భారతరత్న ప్రకటించడం ఆయన దేశానికి చేసిన సేవలకు దక్కే నిజమైన గౌరవమని రాహుల్‌గాంధీ ప్రధానికి రాసిన లేఖలో అభిప్రాయపడ్డారు. ఆయనను సాధికారతకు చిహ్నంగా భావించే కోట్లాది మంది ఆకాంక్షలను నెరవేర్చినట్టు అవుతుందని రాహుల్ తన లేఖను ముగించారు. అయితే, రాహుల్ డిమాండ్‌పై బీఎస్పీ అధినేత్రి మాయావతి విమర్శలు గుప్పించారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వంటి దళిత ఐకాన్‌ల గుర్తింపు విషయంలో కాంగ్రెస్ పార్టీ గత చరిత్రను ఆమె నిలదీశారు.

# నెతన్యాహును వెంటాడి చంపుతాం

మొదటి పేజి తరువాయి

నెతన్యాహు బతికి ఉన్నట్టే అయితే ఆయనను వెంటాడి మరీ అంతమొందిస్తామని హెచ్చరించింది. సోషల్ మీడియాలో ఈ మేరకు గట్టి వార్నింగ్ ఇచ్చింది. చిన్నారులను పొట్టనపెట్టుకున్న ఆయనను వదిలిపెట్టబోమని స్పష్టం చేసింది. ఇరాన్, ఇజ్రాయెల్-అమెరికా ఘర్షణలు మొదలై ఇప్పటికే రెండు వారాలు గడిచిపోయాయి. మరోవైపు, ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు కొన్ని రోజులుగా బహిరంగ ప్రదేశాల్లో కనిపించకపోవడంతో ఆయన ఆచూకీ విషయంలో రకరకాల వదంతులు వ్యాపించాయి. ఈ క్రమంలో ఇటీవల నెతన్యాహు పత్రికా సమావేశానికి సంబంధించిన వీడియో విడుదల కావడంతో అనుమానాలు మరింత బలపడ్డాయి. వీడియోలో నెతన్యాహు చేతికి ఏకంగా ఆరు వేళ్లు ఉండటం గమనించిన కొందరు అది ఏఐతో చేసిన వీడియో అని కామెంట్ చేశారు. ఈ క్రమంలో అమెరికా రాజకీయాల విశ్లేషకురాలు కాండిస్ ఓవెన్స్ కూడా నెతన్యాహు ఎక్కడ? అని ప్రశ్నించడం మరింత కలకలం రేపింది. ఈ నేపథ్యంలో ఇజ్రాయెల్ ప్రధాని కార్యాలయం కూడా స్పందించింది. ప్రధాని క్షేమంగా ఉన్నారని ఎక్స్ వేదికగా స్పష్టం చేసింది. నెట్టింట ప్రచారంలో ఉన్న వదంతులను కొట్టిపారేసింది. ఇక నెతన్యాహు తనయుడు కూడా కొన్ని రోజులుగా కనిపించట్లేదన్న వార్త కూడా ప్రస్తుతం కలకలం రేపుతోంది. సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే ఆయన మార్చి 9 నుంచి ఎలాంటి పోస్టులు పెట్టకపోవడంతో ఆందోళన వ్యక్తమవుతోంది. ఇక ఈ యుద్ధంలో ఇప్పటివరకూ దాదాపు 2 వేల మంది మరణించగా వారిలో అధిక శాతం మంది ఇరాన్ పౌరులేనని అంతర్జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి.

# డ్రగ్స్ పార్టీలో పట్టుబడిన ఏలూరు ఎంపీ... టీడీపీపై షర్మిల ఫైర్

మొదటి పేజి తరువాయి

అతడిపై తక్షణమే అనర్హత వేటు వేయాలని, తెలుగుదేశం పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా షర్మిల సోషల్ మీడియాలో స్పందిస్తూ... "ఢిల్లీలో పార్లమెంట్ సమావేశాలు జరుగుతుంటే, ఇక్కడ ఎంపీ కొకైన్‌తో విందు, చిందులు చేయడం దారుణం. రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉండి ఇంత బాధ్యతారహితంగా వ్యవహరిస్తారా? డ్రగ్స్ టెస్టులో పాజిటివ్ వచ్చింది కదా, ఇప్పుడు చంద్రబాబు ఏం చర్యలు తీసుకుంటారు?" అని ప్రశ్నించారు. డ్రగ్స్ తీసుకుంటూ పట్టుబడిన ఎంపీ సమాజానికి ఏం సందేశం ఇస్తున్నారని, యువతను డ్రగ్స్ వాడమని ప్రోత్సహిస్తున్నారా? అని షర్మిల నిలదీశారు. ఓట్లు వేసి గెలిపించిన ఏలూరు ప్రజలకు ఏం సమాధానం చెబుతారని ఆమె ప్రశ్నించారు. డ్రగ్స్‌పై నిజంగానే కూటమి ప్రభుత్వం ఉక్కుపాదం మోపాలనుకుంటే, ముందుగా తమ సొంత పార్టీ ఎంపీపై చర్యలు తీసుకుని ముఖ్యమంత్రి చంద్రబాబు తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని షర్మిల సవాల్ విసిరారు.

# ఏలూరు ఎంపీ పుట్టా మహేశ్‌పై చంద్రబాబు సీరియస్... నోటీసులు ఇవ్వాలని పల్లాకు ఆదేశం!

అమరావతి: మొయినాబాద్ ఫామ్ హౌస్‌లో జరిగిన డ్రగ్స్ పార్టీ వ్యవహారంలో ఏలూరు టీడీపీ ఎంపీ పుట్టా మహేశ్ కుమార్ యాదవ్ పట్టుబడటంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఆరోపణలను చాలా సీరియస్‌గా తీసుకున్న ఆయన, పార్టీ కార్యకలాపాలకు తక్షణమే దూరంగా ఉండాలని పుట్టా మహేశ్‌ను ఆదేశించారు. ఈ విషయంపై స్పందించిన చంద్రబాబు.. పుట్టా మహేశ్ నుంచి వివరణ కోరుతూ షోకాజ్ నోటీసులు జారీ చేయాలని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావుకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. అలాగే, డ్రగ్స్ కేసులో పుట్టా పట్టుబడిన వ్యవహారంపై పూర్తిస్థాయి నివేదిక సమర్పించాలని కూడా పల్లాను ఆదేశించారు. వ్యక్తుల బలహీనతలు, వ్యక్తిగత తప్పిదాల వల్ల పార్టీ ప్రతిష్ఠకు భంగం కలిగించే చర్యలను ఎట్టిపరిస్థితుల్లోనూ సహించేది లేదని చంద్రబాబు తేల్చిచెప్పారు. డ్రగ్స్ వంటి తీవ్రమైన ఆరోపణలు ఎదుర్కొంటున్న వారు ఎవరైనా సరే, ఉపేక్షించే ప్రసక్తే లేదని పార్టీ జాతీయ అధ్యక్షుడి హోదాలో ఆయన ఉద్ఘాటించారు. ఈ ఘటనపై పార్టీపరంగా కఠిన చర్యలు ఉంటాయనే సంకేతాలను ఇచ్చారు.

# డ్రగ్స్ పార్టీలో పట్టుబడిన పుట్టా మహేశ్‌కు ఎంపీగా ఉండే అర్హత లేదు- కాకాణి గోవర్ధన్ రెడ్డి

అమరావతి: డ్రగ్స్ పార్టీలో పట్టుబడిన ఏలూరు టీడీపీ ఎంపీ పుట్టా మహేశ్‌కు పదవిలో కొనసాగే నైతిక అర్హత లేదని వైసీపీ నేత, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శించారు. పుట్టా మహేశ్‌ను రక్షించడానికి స్వయంగా ముఖ్యమంత్రి చంద్రబాబే రంగంలోకి దిగారని, డ్రగ్స్ మాఫియాను ఆయనే పెంచి పోషిస్తున్నారని ఆరోపించారు. సామాన్యుడికి ఒక రూల్, ప్రజాప్రతినిధికి మరో రూల్ ఉండకూడదని ఆయన స్పష్టం చేశారు. హైదరాబాద్ శివారు మొయినాబాద్‌లోని బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డికి చెందిన ఫామ్‌హౌస్‌లో జరిగిన వీకెండ్ పార్టీలో డ్రగ్స్ కలకలం సృష్టించిన సంగతి తెలిసిందే. ఈ పార్టీలో పుట్టా మహేశ్ డ్రగ్స్ తీసుకున్నట్లు ఈగిల్ ఫోర్స్ పోలీసులు అధికారికంగా ప్రకటించారు. ఈ ఘటన ఏపీ రాజకీయాల్లో పెద్ద దుమారం రేపింది. ఈ నేపథ్యంలో కాకాణి మాట్లాడుతూ, "చంద్రబాబు బ్రాండ్ అంటేనే డ్రగ్స్ బ్రాండ్" అంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఈ ఘటనతో వైసీపీ నేతలు టీడీపీని 'డ్రగ్స్ పార్టీ'గా అభివర్ణిస్తూ విమర్శలు గుప్పిస్తున్నారు. ప్రస్తుతం ఈ డ్రగ్స్ కేసుపై పోలీసుల విచారణ కొనసాగుతోంది. ఇదే ఫామ్‌హౌస్‌లో కాల్పులు జరిపిన వ్యక్తిని కూడా అరెస్టు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఈ వ్యవహారంలో ప్రభుత్వం పుట్టా మహేశ్‌పై ఎలాంటి చర్యలు తీసుకుంటుందనేది రాజకీయ వర్గాల్లో ఆసక్తికరంగా మారింది.

# పార్లమెంట్ మెట్లపై టీ, పకోడీ.. రాహుల్ గాంధీకి ఆ మాత్రం తెలియదా - అమిత్ షా ఆగ్రహం



ఢిల్లీ: ప్రధాని మోదీని, బీజేపీని వ్యతిరేకించే క్రమంలో కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ దేశాన్ని అపఖ్యాతి పాలు చేస్తున్నారని కేంద్ర హోంమంత్రి అమిత్ షా మండిపడ్డారు. ఇటీవల రాహుల్ గాంధీ పార్లమెంట్ మెట్లపై నిలబడి టీ, పకోడీ తీసుకోవడంపై అమిత్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్లమెంట్ అనేది చాలా పవిత్ర స్థలమని, అల్పాహారం ఎక్కడ తీసుకోవాలో కూడా రాహుల్‌కు తెలియదా అని ప్రశ్నించారు. రాహుల్ చర్యలను ఏ భారతీయుడూ సమర్థించడని అన్నారు. ప్రస్తుతం అస్సాం పర్యటనలో ఉన్న హోంమంత్రి అమిత్ షా ఆ రాష్ట్ర వైద్యారోగ్య రంగానికి సంబంధించి రూ.2 వేల కోట్ల విలువైన పనులకు శంకుస్థాపనలు చేశారు. అనంతరం ప్రసంగిస్తూ రాష్ట్రంలో కాంగ్రెస్ గత పాలనపై విమర్శలు గుప్పించారు. 'గత పదిహేనేళ్ల పాలనలో కాంగ్రెస్ అస్సాం వైద్యారోగ్య బడ్జెట్ నుంచి రూ.150 కోట్లు కాజేసింది. ఆ పార్టీ కేవలం తమ కుటుంబాల పాలన కోసమే పని చేసింది. ఆ సమయంలో రాష్ట్రంలో ఆరోగ్య వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉండేది' అని అమిత్ షా విమర్శించారు. అస్సాం రాష్ట్రంలోని వైద్య సదుపాయాలను గుజరాత్, మహారాష్ట్ర, కర్ణాటక వంటి రాష్ట్రాల స్థాయికి తీసుకురావడానికి సీఎం హిమంత బిశ్వశర్మ ఎంతగానో కృషి చేశారని ప్రశంసించారు (దీజీూ జం జశీఅస్త్రతీవం ఎవమ్ఖ్వ). రాష్ట్రంలో అన్ని వర్గాల వారికి అందుబాటు ధరల్లో వైద్య సేవలు అందించేందుకు బీజేపీ ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. కాగా, త్వరలో అస్సాం రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు జరగబోతున్నాయి. ఈ నేపథ్యంలో ఆ రాష్ట్రంలో హోం మంత్రి అమిత్ షా తరచుగా పర్యటనలు చేస్తున్నారు.

# డ్రగ్స్ టెస్టుకు నేను సిద్ధం... - కాంగ్రెస్ సవాల్ స్వీకరించిన కేటీఆర్

మొదటి పేజి తరువాయి



డ్రగ్స్ వాడేవారు ఎవరైనా, ఏ పార్టీకి చెందినవారైనా చట్ట ప్రకారం కఠినంగా శిక్షించాలని స్పష్టం చేశారు. "ఏ టెస్టుకైనా నేను సిద్ధమని ఇప్పటికే చాలాసార్లు చెప్పాను. అన్ని రాజకీయ పార్టీలకు చెందిన ప్రజాప్రతినిధులు ఈ పరీక్ష చేయించుకోవాలన్న మహేశ్ కుమార్ గౌడ్ సూచనను స్వాగతిస్తున్నాను. మనమే ఉదాహరణగా నిలుద్దాం" అని కేటీఆర్ 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. సోమవారం నుంచి ప్రారంభమయ్యే అసెంబ్లీ సమావేశాల సందర్భంగా, కాంగ్రెస్ ఎమ్మెల్యేలతో పాటు కేటీఆర్, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలందరూ డ్రగ్స్ టెస్టుకు రావాలని టీపీసీసీ అధ్యక్షుడు బి. మహేశ్ కుమార్ గౌడ్ సవాల్ విసిరారు. శనివారం రాత్రి మొయినాబాద్‌లోని ఓ ఫామ్‌హౌస్‌పై పోలీసులు దాడి చేయగా, బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి సహా ఆరుగురు డ్రగ్స్ తీసుకున్నట్లు తేలిన నేపథ్యంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ పరిణామాలపై స్పందించిన కేటీఆర్.. డ్రగ్స్ కేసును అడ్డం పెట్టుకుని బీఆర్ఎస్ పార్టీపై బురద చల్లడం నీచ రాజకీయాలకు నిదర్శనమని మండిపడ్డారు. ప్రతీ డ్రగ్స్ కేసులోకి అనవసరంగా తన పేరును లాగితే చట్టపరమైన నోటీసులతో స్పందించాల్సి ఉంటుందని హెచ్చరించారు. హైదరాబాద్ శివారు మొయినాబాద్‌లోని ఫామ్‌హౌస్‌పై శనివారం రాత్రి ఈగిల్ బృందం దాడి చేయగా, టీడీపీ ఎంపీ పుట్టా మహేశ్ కుమార్, మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డితో పాటు మొత్తం ఆరుగురికి డ్రగ్స్ పరీక్షల్లో పాజిటివ్‌గా నిర్ధారణ అయింది. పట్టుబడిన వారిని ఈగిల్ బృందం మొయినాబాద్ పోలీసులకు అప్పగించింది.

# ఏపీలో నేటి నుండి "రైతన్న మీ కోసం".. చంద్రబాబు ఆదేశం!

మొదటి పేజి తరువాయి



రైతు సేవా కేంద్రం పరిధిలో కార్యక్రమాలు

ప్రతి జిల్లాలోను రైతు సేవా కేంద్రం పరిధిలో వ్యవసాయ అనుబంధ శాఖల సిబ్బంది, సహకార నీటి సంఘాల సభ్యులతో కలిసి ఈ కార్యక్రమాన్ని చేపడతారు. ప్రత్తిపాడు నియోజకవర్గ కేంద్రంగా ఈ కార్యక్రమం ప్రారంభమవుతుందని ప్రత్తిపాడు ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు వెల్లడించారు. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 47 లక్షల మంది రైతులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధుల ద్వారా రూ.2677 కోట్ల ఆర్థిక సహాయం అందించామని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.

రైతాంగ సంక్షేమానికి ఏపీ సర్కార్ పెద్దపీట

రైతాంగం సంక్షేమం కోసం ప్రభుత్వం పలు చర్యలు తీసుకుంటోందని చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో పంటకాలువల్లో పూడిక తొలగింపు పనులు నిర్లక్ష్యానికి గురయ్యాయని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కోట్లాది రూపాయలు ఖర్చు చేసి కాలువలను శుభ్రం చేయించినట్లు పేర్కొన్నారు. దీంతో సాగునీటి సరఫరా మెరుగుపడిందని అన్నారు.

# తెలంగాణ రైతులకు శుభవార్త

హైదరాబాద్: తెలంగాణ రైతులకు ప్రభుత్వం శుభవార్త అందించింది. ఈ నెల 22వ తేదీన రైతు భరోసా మొదటి విడత నిధుల విడుదల చేయనుంది. సిద్ధిపేట జిల్లా నర్మెట్టలో నిధులు విడుదల చేయనున్నారు సీఎం రేవంత్‌రెడ్డి. 70 లక్షల మంది రైతుల ఖాతాల్లో రైతు భరోసా నిధులు జమ చేయనుంది కాంగ్రెస్ ప్రభుత్వం. ఈ నిధుల్ని మొత్తం మూడు విడతల్లో విడుదల చేయనున్నారు . తొలి విడతగా రూ. 3, 590 కోట్ల నిధులు విడుదల చేయనుండగా, రెండో విడతగా రూ. 2, 650 కోట్ల నిధులు విడుదల చేయనున్నారు. ఈ నెల 22వ తేదీన తొలి విడత, ఆపై 20 రోజుల తర్వాత రెండో విడత నిధులు విడుదల చేయనుంది తెలంగాణ ప్రభుత్వం. మొత్తం మూడు విడతల్లో రూ. 9 వేల కోట్ల నిధులను విడుదల చేయనున్నారు.

డైలమాకు తెర..!

గత యాసంగిలో రైతు భరోసా పెట్టుబడి సాయం ముందుగానే రైతుల ఖాతాల్లో ఎకరానికి 6 వేల చొప్పున జమ చేసిన విషయం తెలిసిందే. కానీ ప్రస్తుత యాసంగిలో రైతు భరోసా ఇంకా రాకపోవడంతో రైతులు ఆందోళన వ్యక్తమైంది. చెందుతున్నారు. ఈ యాసంగి రైతు భరోసా డబ్బులు ఖాతాల్లో జమ చేస్తుందో చేయదో అన్న ఆందోళనలో ఉన్న సమయంలో ప్రభుత్వం శుభవార్త చెప్పడంతో రైతుల డైలమాకు తెరపడింది. ప్రస్తుత యాసంగి సీజన్ జిల్లా వ్యాప్తంగా 5,16,327 ఎకరాల్లో వరితో పాటు వివిధ పంటలు సాగయ్యాయి. వరి సుమారు 5 లక్షల ఎకరాల్లో సాగు చేశారు. పెట్టుబడుల సమయంలో రైతుభరోసా అందక రైతులు ప్రైవేట్ వ్యాపారులను ఆశ్రయించాల్సి వచ్చింది. పొలాలు దున్నకం, విత్తనాలు, ఎరువుల కొనుగోలు, వరి నాట్ల కోసం రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. పెట్టుబడి కోసం అధిక వడ్డీకి అప్పులు తీసుకుని యాసంగి సాగును పూర్తి చేశారు. రైతు భరోసా వస్తుందనే ఆశతో అప్పులు చేసి పెట్టుబడి పెట్టారు. తాజాగా రైతు భరోసా నిధులపై ప్రభుత్వ ప్రకటనతో రైతులకు ఊరట లభించింది.

# గ్యాస్ వినియోగదారులకు బిగ్ షాక్.. కేంద్రం కొత్త ఆదేశాలు

న్యూఢిల్లీ: ఎల్‌పీజీ,పీఎన్‌జీ గ్యాస్ వినియోగదారులకు కేంద్రం బిగ్ షాక్ ఇచ్చింది. వినియోగదారుల వద్ద ఒక గ్యాస్ కనెక్షన్ మాత్రమే ఉండాలని సూచించింది. రెండో గ్యాస్ కనెక్షన్ ఉంటే వెంటనే తిరిగి ఇచ్చేయాలని తెలిపింది. పశ్చిమాసియాలో జరుగుతున్న యుద్ధం ప్రపంచ దేశాల్లో గ్యాస్, చమురు,ఎరువుల రంగాలను తీవ్ర సంక్షోభానికి గురిచేస్తోంది. ఈ నేపథ్యంలో పలు దేశాలు సంక్షోభాన్ని తగ్గించేలా ఆయా రంగాల్లో కఠిన నిబంధనలు అమలు చేస్తున్నాయి. తాజాగా భారత్ సైతం ఎల్‌పీజీ గ్యాస్ కనెక్షన్‌ల విషయంలో కీలక నిర్ణయం తీసుకుంది. గ్యాస్ వినియోగదారులు ఏదైనా ఒక గ్యాస్ కనెక్షన్ వినియోగించుకోవాలి. రెండో గ్యాస్ కనెక్షన్ ఉంటే వెంటనే సంబంధిత గ్యాస్ ఏజెన్సీలకు సమాచారం ఇవ్వాలని కేంద్ర పెట్రోలియం మంత్రిత్వ శాఖ ఎల్‌పీజీ నియమాలలో మార్పులు చేసింది. ఈ మేరకు అధికారిక నోటిఫికేషన్ విడుదల చేసింది. పిప్డ్ నేచురల్ గ్యాస్ పాటు లిక్విఫైడ్ పెట్రోలియం గ్యాస్ కనెక్షన్ ఉన్న వినియోగదారులు ఎల్‌పీజీ కనెక్షన్‌ను తిరిగి సంబంధిత ఏజెన్సీలకు ఇచ్చేయాలని ఆదేశించింది. ఈ నిర్ణయం ఇంధన వినియోగంలో పారదర్శకతను పెంచడమే కాకుండా, సబ్సిడీ దుర్వినియోగాన్ని అరికట్టడమే లక్ష్యంగా తీసుకున్నట్లు అధికారిక ప్రకటనలో పేర్కొంది. ప్రస్తుతం దేశవ్యాప్తంగా అనేక గృహాలు పీఎన్‌జీ కనెక్షన్‌తో పాటు ఎల్‌పీజీ కనెక్షన్‌ను కూడా కలిగి ఉన్నాయి. ఇది వినియోగదారులకు సౌకర్యంగా ఉన్నప్పటికీ, సబ్సిడీ లబ్ధి విషయంలో గందరగోళం, దుర్వినియోగం జరుగుతున్నట్లు ప్రభుత్వం గుర్తించింది. ఈ నేపథ్యంలో ఒక గృహానికి ఒకే ఇంధన కనెక్షన్ అనే విధానాన్ని కఠినంగా అమలు చేయాలని నిర్ణయించింది. పీఎన్‌జీ గ్యాస్ కనెక్షన్ ఉన్న గృహాలు వెంటనే ఎల్‌పీజీ కనెక్షన్‌ను సమర్పించాలి. ఈ ప్రక్రియను ఆలస్యం చేయకుండా సంబంధిత గ్యాస్ కంపెనీలకు సమాచారం ఇవ్వాలి. ఇకపై సబ్సిడీ లబ్ధి ఒకే కనెక్షన్‌కు మాత్రమే వర్తిస్తుంది. ఈ నిర్ణయం వల్ల వినియోగదారులకు కొన్ని మార్పులు చోటు చేసుకుంటాయి. పీఎన్‌జీ కనెక్షన్ ఉన్నవారు ఇకపై ఎల్‌పీజీ సబ్సిడీ పొందలేరు. ఎల్‌పీజీ కనెక్షన్‌ను సమర్పించిన తర్వాత పీఎన్‌జీ ద్వారా గ్యాస్ నిరంతర సరఫరా కొనసాగుతుంది. ఇంధన వినియోగంలో పారదర్శకత పెరుగుతుంది. అక్రమ గ్యాస్ కనెక్షన్లు తగ్గనున్నాయి. ఈ నిర్ణయంపై గ్యాస్ వినియోగదారులు భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. కొందరు పీఎన్‌జీ కనెక్షన్ ఉన్నవారు ఎల్‌పీజీ అవసరం లేదని భావిస్తున్నారు. అయితే అత్యవసర పరిస్థితుల్లో ఎల్‌పీజీ సౌకర్యం లేకపోవడం ఇబ్బందికరమవుతుందని మరికొందరు అంటున్నారు. కాగా, పెట్రోలియం అండ్ నేచురల్ గ్యాస్ మంత్రిత్వ శాఖ , అలాగే పెట్రోలియం, నేచురల్ గ్యాస్ రెగ్యులేటరీ బోర్డ్ ద్వారా విడుదలైన గణాంకాల ఆధారంగా దేశంలో లిక్విఫైడ్ పెట్రోలియం గ్యాస్ కనెక్షన్ 33.2కోట్ల మందికి.. పిప్డ్ నేచురల్ గ్యాస్ కనెక్షన్1.36కోట్ల మంది వినియోగిస్తున్నారు.

# విదేశాల్లో ఉన్న సొంత పౌరుల రక్షణలో భారత్ మేటి... అంతర్జాతీయ మీడియా ప్రశంసలు

న్యూఢిల్లీ: ప్రపంచంలోని ఏ మూలన సంక్షోభం తలెత్తినా, యుద్ధ మేఘాలు కమ్ముకున్నా... అక్కడ చిక్కుకుపోయిన తమ పౌరులను కాపాడుకోవడంలో భారత్ అత్యంత చురుగ్గా, వేగంగా స్పందించే దేశంగా ముందు వరుసలో నిలుస్తోందని ఓ తాజా నివేదిక ప్రశంసించింది. ఈ విషయంలో భారత ప్రభుత్వం చూపుతున్న నిబద్ధత, సమన్వయంతో కూడిన భారీ తరలింపు చర్యలు ప్రపంచవ్యాప్తంగా దేశ కీర్తిని పెంచుతున్నాయని 'టైమ్స్ కువైట్' తన కథనంలో పేర్కొంది. కేవలం తమ పౌరులనే కాకుండా, అత్యవసర సమయాల్లో విదేశీయులను సైతం సురక్షితంగా తరలించి భారత్ తన మానవతా దృక్పథాన్ని, అంతర్జాతీయ సంఘీభావాన్ని చాటుకుంటోందని ఆ నివేదిక కొనియాడింది. వేగవంతమైన దౌత్యపరమైన చర్చలు, ప్రభుత్వ ఏజెన్సీల మధ్య అద్భుతమైన సమన్వయం, సమర్థవంతమైన సైనిక లాజిస్టిక్స్‌తో వేలాది మంది భారతీయులను ప్రమాదకర పరిస్థితుల నుంచి సురక్షితంగా స్వదేశానికి చేర్చగలిగిందని వెల్లడించింది. ఇటీవలి కాలంలో చేపట్టిన ఆపరేషన్ రాహత్, ఆపరేషన్ సంకట్ మోచన్, ఆపరేషన్ గంగ, ఆపరేషన్ కావేరి వంటివి ఇందుకు నిదర్శనమని నివేదిక వివరించింది. 2025 మధ్యలో ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య ఉద్రిక్తతలు పెరిగినప్పుడు, భారత ప్రభుత్వం 'ఆపరేషన్ సింధు' పేరుతో తమ పౌరులను సురక్షితంగా తరలించింది. సంక్షోభ ప్రాంతంలోని వారిని ముందుగా పొరుగున ఉన్న అర్మేనియాకు తరలించి, అక్కడి నుంచి ప్రత్యేక విమానాల్లో భారత్‌కు తీసుకొచ్చారు. ఈ తరలింపు ప్రక్రియ చాలా సాఫీగా, చక్కటి ప్రణాళికతో జరిగిందని, ప్రయాణ ఏర్పాట్లు చేసేంత వరకు సౌకర్యవంతమైన వసతి కల్పించారని స్వదేశానికి తిరిగి వచ్చిన వారు తెలిపినట్లు నివేదికలో పేర్కొన్నారు. భారత రాయబార కార్యాలయం అందించిన సహాయం చూసి తాను ఆశ్చర్యపోయానని కశ్మీర్‌కు చెందిన సెహ్రిష్ రఫీక్ చెప్పినట్లు టైమ్స్ కువైట్ ఉటంకించింది. 'మా కోసం రాయబార కార్యాలయం ఇంతలా శ్రమిస్తుందని నేను మొదట నమ్మలేకపోయాను. కశ్మీరీలు అందరూ భారత ప్రభుత్వానికి నిజంగా కృతజ్ఞతలు తెలుపుతున్నారు' అని ఆమె అన్నారు. ఈ ఆపరేషన్ ఎంతో సహాయకారిగా ఉందని, తమ భద్రతకు భరోసా ఇచ్చిన ఎంబసీకి పుల్వామాకు చెందిన మీర్ మహ్మద్ ముషారఫ్ కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా, రష్యా-ఉక్రెయిన్ యుద్ధ సమయంలో భారత్ 'ఆపరేషన్ గంగ'ను ప్రారంభించి రికార్డు స్థాయిలో తరలింపు చేపట్టింది.

# బీఆర్ఎస్ పార్టీపై బురద చల్లడం నీచ రాజకీయాలకు నిదర్శనం

హైదరాబాద్: బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తాను డ్రగ్స్ టెస్టుకు సిద్ధంగా ఉన్నానని ఆదివారం ప్రకటించారు. మొయినాబాద్ ఫామ్‌హౌస్‌లో జరిగిన డ్రగ్స్ పార్టీ వ్యవహారంలో కాంగ్రెస్ నేతలు విసిరిన సవాల్‌ను ఆయన స్వీకరించారు. డ్రగ్స్ వాడేవారు ఎవరైనా, ఏ పార్టీకి చెందినవారైనా చట్ట ప్రకారం కఠినంగా శిక్షించాలని స్పష్టం చేశారు. "ఏ టెస్టుకైనా నేను సిద్ధమని ఇప్పటికే చాలాసార్లు చెప్పాను. అన్ని రాజకీయ పార్టీలకు చెందిన ప్రజాప్రతినిధులు ఈ పరీక్ష చేయించుకోవాలన్న మహేశ్ కుమార్ గౌడ్ సూచనను స్వాగతిస్తున్నాను. మనమే ఉదాహరణగా నిలుద్దాం" అని కేటీఆర్ 'ఎక్స్'లో పోస్ట్ చేశారు.

# జగన్‌రెడ్డిని సీమ నుంచి వెలివేయాలి

మాజీ ముఖ్యమంత్రి జగన్‌రెడ్డిని రాయలసీమ నుంచి వెలివేయాలని ప్రభుత్వ విప్, రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. రాయదుర్గం నియోజకవర్గానికి జల్ జీవన్ మిషన్ కింద తాగునీటి పథకాన్ని అమలు చేయాలని రాష్ట్ర కేబినెట్ నిర్ణయం తీసుకున్నందుకు కృతజ్ఞతగా.. ఆదివారం డి. హీరేహాళ్ మండల కేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్, మంత్రి నారా లోకేష్ చిత్రపటాలకు క్షీరాభిషేకం నిర్వహించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో కాలవ మాట్లాడుతూ.. ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగునీరు అందించాలన్న లక్ష్యంతో జల్‌జీవన్ మిషన్ పథకాన్ని రాయదుర్గం నియోజకవర్గానికి వర్తింపజేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. వెనకబడిన రాయలసీమ(=ఋఋశ్రీఋంవవమ్ఋ) ప్రాంతానికి ఈ పథకానికి 2019లోనే అప్పటి టీడీపీ ప్రభుత్వం అనుమతులు ఇచ్చి శంకుస్థాపన చేసిందన్నారు. 2019లో అధికారంలోకి వచ్చిన జగన్‌రెడ్డి ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని కొనసాగించకుండా సీమ ప్రజలకు ద్రోహం చేసిందని విమర్శించారు.

అఖండ భూమి

మంగళవారం 17- 03 - 2026

## ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం ప్రాణ త్యాగం చేసిన మహనీయుడు పొట్టి శ్రీరాములు



**మాచవరం మార్చి 16 (అఖండ భూమి న్యూస్):** ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం ప్రాణాలు సైతం లెక్కచేయకుండా 58 రోజుల పాటు ఆమరణ నిరాహార దీక్ష చేసి రాష్ట్రాన్ని సాధించిన మహనీయుడు అమరజీవి పొట్టి శ్రీరాములు ఒక్కరేనని మాచవరం వాసవి కళ్యాణ మండపం అధ్యక్షులు చిటిప్రోలు నరసింహారావు అన్నారు. సోమవారం మాచవరం వాసవి ఆర్యవైశ్య కళ్యాణ మండపం ఆవరణలో అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి ఆర్యవైశ్య సంఘం నాయకులు పూలమాలలు వేసి నివాళు లర్పించారు ఈ సందర్భంగా నరసింహారావు మాట్లాడుతూ కోటమి ప్రభుత్వం ఏర్పడ్డాక అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగాలను గుర్తించుకొని అందుకు గుర్తుగా అమరావతి రాజధానిలో 58 అడుగుల అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహాన్ని ఏర్పాటు చేసినందుకు ఆర్యవైశ్యులందరం సంతోషిస్తున్నామన్నారు .ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి ప్రత్యేక వాహనాల్లో మాచవరం మండలం నుండి ఆర్యవైశ్య సంఘం నాయకులు బయలుదేరి వెళ్లారు ఈ కార్యక్రమంలో మండల ఆర్యవైశ్య సంఘం నాయకులు పాల్గొన్నారు

## ఆలమూరు పోలీస్ స్టేషన్‌ను సందర్శించి రికార్డులు పరిశీలించిన జిల్లా ఎస్పీ రాహుల్ మీనా.




**ఆలమూరు,మార్చి 16(అఖండ భూమి న్యూస్):**డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ రాహుల్ మీనా సోమవారం సాయంత్రం ఆలమూరు పోలీస్ స్టేషన్‌ను సందర్శించి స్టేషన్‌లోని రికార్డులను పరిశీలించారు. స్టేషన్ పనితీరును సమీక్షిస్తూ పోలీసు అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం చింతలూరు శ్రీ నూకాంబికా అమ్మవారి జాతర సందర్భంగా చేపట్టాల్సిన భద్రతా ఏర్పాట్లపై ప్రత్యేకంగా సమీక్ష నిర్వహించారు. జాతరకు భారీగా భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. క్యూలైన్లు, ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్ సదుపాయాలు, భక్తుల రాకపోకలకు ప్రత్యేక మార్గాలు ఏర్పాటు చేయడం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని పేర్కొన్నారు. రావులపాలెం రూరల్ సీఐ విద్యాసాగర్ పర్యవేక్షణలో ఆలమూరు ఎస్ఐ జి నరేష్ ఆధ్వర్యంలో పోలీసులు మరియు అధికారులు సమన్వయంతో పనిచేసి జాతర నిర్వహణ సజావుగా సాగేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని ఎస్పీ సూచించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా పోలీసు శాఖకు చెందిన ఇతర అధికారులు కూడా పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్షలకు మండలంలో 26 మంది విద్యార్థుల గైహాజరు

**( రేపల్లె నియోజకవర్గ ఇంచార్జి: సిహెచ్ రాంబాబు.చెరుకుపల్లి ,మార్చి 16, అఖండ భూమి న్యూస్)** చెరుకుపల్లి మండలంలో పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. మండలంలోని గూడవల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, నడింపల్లి వనజ చంద్ర పబ్లిక్ స్కూల్,గుల్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,కావూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలును నాలుగు పరీక్ష కేంద్రాలుగా ప్రభుత్వ కేటాయించింది. ఆయా కేంద్రాల్లో మొత్తం 596 మంది విద్యార్థులు పరీక్ష వ్రాయవలసి ఉండగా 580 మంది విద్యార్థులు పరీక్షకు హాజరైనట్లు 26 మంది విద్యార్థినీ ,విద్యార్థులు గైహాజరైనట్లుఎంఈఓ పి. లాజర్ తెలిపారు.

## పదో తరగతి పరీక్షకు 12 మంది గైర్హాజరు. ఎంఈఓ శ్రీధర్

ప్రశాంతంగా ప్రారంభమైన టెన్త్ ఎగ్జామ్స్



**మాచవరం మార్చి 16 (అఖండ భూమి న్యూస్):** మాచవరం మండలంలో సోమవారం 10వ తరగతి పరీక్షలు ప్రశాంత వాతావరణంలో ప్రారంభమయ్యాయని మండల విద్యాశాఖ అధికారి శ్రీధర్ తెలిపారు మాచవరంలో జిల్లా పరిషత్ హై స్కూల్ మరియు జీకే పబ్లిక్ హై స్కూల్లో ఎగ్జామ్స్ సెంటర్లు ఏర్పాటు చేశారని ఈ రెండు ఎగ్జామ్స్ సెంటర్లో 144 సెక్షన్ అమల్లో ఉంది పరీక్షా కేంద్రాలకు విద్యార్థులు తల్లిదండ్రులు 100 మీటర్ల దూరంలో ఉంచామన్నారు ఈ పరీక్షలకు 12 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని ఎంఈఓ తెలిపారు వీరిలో జిల్లా పరిషత్ మందికి హైస్కూల్లో 234 మందికి గాను 226 మంది విద్యార్థులు హాజరు కాగా 8 మంది గైరు హాజరయ్యారు. జీకే పబ్లిక్ హై స్కూల్లో 215 మంది విద్యార్థులకు గాను 211 మంది విద్యార్థులు హాజరు కాగా నలుగురు విద్యార్థులు గైర్హాజరయ్యారు. రెండు ఎగ్జామ్స్ సెంటర్లో 449 మంది విద్యార్థులకు గాను 437 మంది విద్యార్థులు హాజరయ్యారన్నారు ఎగ్జామ్స్ సెంటర్లలో విద్యార్థులకు త్రాగునీరు వైద్య సౌకర్యం కల్పించామన్నారు ఎటువంటి మాస్ కాఫింగు తావు లేకుండా పగడ్బందీగా పరీక్షల ప్రారంభించామన్నారు. పరీక్ష కేంద్రాల్లో చీఫ్ సూపర్డెంట్లు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు

## ఆధునిక సాగుతోనే రైతులకు లాభసాటి

మండల వ్యవసాయ అధికారి ఉషారాణి



**దేవనకొండ, మార్చి 16 (అఖండ భూమి న్యూస్):** మండల కేంద్రంలో సోమవారం నిర్వహించిన "రైతన్న – మీకోసం" కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి బి.ఉషారాణి గారు రైతులకు సాగుపై కీలక సూచనలు చేశారు.బిందు సేద్యం (డ్రిప్) కోసం ఎస్సీ,ఎస్టీ రైతులకు 100% సబ్సిడీ అందుబాటులో ఉందని,దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.సాగులో అగ్రిటెక్ యాప్, డ్రోన్లు,మరియు ఆధునిక యంత్రాల వినియోగంపై అవగాహన కల్పించారు.మట్టి పరీక్షలు చేయించుకోవాలని,రసాయన ఎరువులు తగ్గించి సహజ వ్యవసాయంపై దృష్టి పెట్టాలని సూచించారు.మార్కెట్ డిమాండ్ ఉన్న పంటలు పండించడం ద్వారా గిట్టుబాటు ధర పొందవచ్చని వివరించారు.నీటి నిల్వ పద్ధతులు మరియు ప్రకృతి వైపరీత్యాల సమయంలో పంటల రక్షణపై దిశానిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో ఏఈవోలు రంగన్న,మల్లికార్జున, వివిఏలు కళావతి,హసీనా,టిడిపి మండల కన్వీనర్ విజయభాస్కర్ గౌడ్,సొసైటీ చైర్మన్ రాజశేఖర్ గౌడ్, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ రంగడు, మాజీ జెడ్పిటిసి ఉచ్చురప్ప, కార్యదర్శి శాంతి కుమార్,నాయకులు ఆకల వీరేష్,బండ్లయ్య, రామానాయుడు మరియు స్థానిక రైతులు పాల్గొన్నారు.

## ప్రత్తిపాడు మండలంలో రైతన్న మీకోసం వారోత్సవాలు



**గుంటూరు ( ఏబీ నెట్వర్క్ ) మార్చి 16 (అఖండ భూమి న్యూస్):** గుంటూరు జిల్లా ప్రత్తిపాడు మండలంలోని మల్లాయపాలెం, వంగిపురం గ్రామాలలో సోమవారం రైతన్న మీకోసం వారోత్సవాల కార్యక్రమాన్ని గుంటూరు ఏడిఏ యన్. మోహనరావు పర్యవేక్షణలో నిర్వహించారు. ఈ మేరకు రైతుల సంక్షేమం, సమస్యల పరిష్కారం మరియు ప్రభుత్వ పథకాల అవగాహనకై రైతుల ఇంటికి వెళ్లి ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే ప్రతి 3 రైతు ఇళ్లను



ఒక క్లస్టర్‌గా తీసుకొని రోజుకు 30 క్లస్టర్లు సందర్శించి, ప్రతి క్లస్టర్ వద్ద 20 నిమిషాలు రైతులతో చర్చించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయాధికారి షేక్. సుగుణ బేగం 6 రోజుల్లో మొత్తం సుమారు 540 రైతు కుటుంబాలు కవర్ చేయాలి అని తెలియజేశారు. ఈ సందర్భంగా ఏడిఏ యన్. మోహన్ రావు మాట్లాడుతూ.. రైతులకు ప్రభుత్వం అమలు చేస్తున్న 5 ముఖ్య సూత్రాలను వివరించామన్నారు. అలాగే నీటి భద్రత, డిమాండ్ ఆధారిత వ్యవసాయం, అగ్రిటెక్ వినియోగం, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వ మద్దతు గురించి వివరించామన్నారు. ఏపీఏఐఎంఎస్ యాప్ ఉపయోగాన్ని రైతులకు వివరించామన్నారు. ఏఐ అగ్రానమిస్ట్ ఫీచర్‌ను డెమో రూపంలో తెలియ చేస్తున్నామన్నారు. అలాగే రైతులకు యాప్ డౌన్ లోడ్ చేశామన్నారు.

# ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటు కోసం ప్రాణ త్యాగం చేసిన మహనీయుడు అమరజీవి పొట్టి శ్రీరాములు గారి జయంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళులు

ఎంపీడీవో. షేక్ మహబూబ్ సుభాని.



**(రేపల్లె నియోజకవర్గ ఇన్చార్జి: సిహెచ్ రాంబాబు , చెరుకుపల్లి మార్చి 16 (అఖండ భూమి న్యూస్):** మండల పరిధిలోని మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించడం జరిగినది, ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయే త్యాగం చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు 125 వ జయంతి సందర్భంగా ఆయన ఆశయాలను స్మరించుకుంటూ అధికారులు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కార్యాలయంలో ఏర్పాటు చేసిన పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన త్యాగస్ఫూర్తిని గుర్తుచేసుకున్నారు. ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటుకు ఆయన 58 రోజుల పాటు కఠిన దీక్ష చేసి ఆయన చేసిన ఆత్మత్యాగం తెలుగు ప్రజల చరిత్రలో చిరస్మరణీయమని అధికారులు పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల కార్యాలయ సిబ్బంది, పాల్గొని పొట్టి శ్రీరాములు త్యాగాన్ని కొనియాడుతూ నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో షేక్ మహబూబ్ సుభాని మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం పొట్టి శ్రీరాములు చేసిన నిరాహార దీక్ష మరియు ఆత్మత్యాగం దేశ చరిత్రలో అపూర్వమైన సంఘటనగా నిలిచిందన్నారు. తెలుగు ప్రజల గౌరవం కోసం ఆయన ప్రాణత్యాగం చేయడం ప్రతి ఒక్కరికి ప్రేరణగా నిలుస్తుందని చెప్పారు. నేటి తరాలు ఆయన త్యాగస్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని సమాజ అభివృద్ధి కోసం పనిచేయాలని సూచించారు. ప్రజల మధ్య ఐక్యత, సేవా భావం పెంపొందించడంలో ఆయన ఆశయాలు మార్గదర్శకంగా నిలుస్తాయని పేర్కొన్నారు.అనంతరం డిప్యూటీ ఎంపీడీవో శ్రీనివాస్ మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు త్యాగం తెలుగు జాతి గౌరవాన్ని ప్రపంచానికి తెలియజేసిన మహత్తర ఘట్టమని అన్నారు. రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన ఆయన చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయారని పేర్కొన్నారు. దేశభక్తి, త్యాగం, సమాజ సేవ వంటి విలువలను యువత అలవరచుకోవాలని తెలిపారు. సమాజంలో సేవా భావం పెంపొందించి ప్రజలకు ఉపయోగపడే పనులు చేయడం ద్వారా ఆయన ఆశయాలను కొనసాగించాల్సిన అవసరం ఉందని చెప్పారు.ఈ కార్యక్రమంలో షేక్ గౌస్ రబ్బాని. ఏవో కృష్ణ నాయక్. టైపిస్టు నాగలక్ష్మి. అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# రైతన్నా మీ కోసం వారోత్సవాలు

రైతుల వద్దకు నేతలు -- కార్యకర్తలు

రైతులతో మాట్లాడుతున్న టిడిపి అధ్యక్షుడు పోట్ల గోవిందు





**పుల్లల చెరువు మార్చి 16 (అఖండ భూమి న్యూస్):** ఆంధ్రప్రదేశ్‌లో ప్రతి రైతుతో ప్రత్యక్ష అనుసంధానం ఏర్పర్చుకోవడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రైతన్నా... మీకోసం వారోత్సవాలు కార్యక్రమాన్ని గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు గూడూరి ఎరిక్సన్ బాబు ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం పుల్లలచెరువు మండలంలోనీ ఐ.టీ.వరం గ్రామం లో సోమవారం ప్రతి ఇంటి వెళ్లి రైతులు వద్దకు వెళ్ళి అన్నదాత సుఖీభవ పథకం గురించి మూడు విడతల కలిపి 20,000 రైతులు కి కూటమి ప్రభుత్వం గురించి వివరించిన పుల్లలచెరువు మండల టీడీపీ అధ్యక్షుడు పోట్ల గోవిందు వివరించారు . ఈ సందర్భంగా మండల టిడిపి అధ్యక్షుడు పోట్ల గోవిందు మాట్లాడుతూ వ్యవసాయాభివృద్ధికి ఊతమిచ్చే పంచసూత్రాలతోపాటు అగ్రిటెక్, డీప్‌టెక్ ద్వారా రానున్న ఖరీఫ్ సీజన్‌లో సాగు విధానాలపై రైతులకు అవగాహన . ఎల్‌నినో నేపథ్యంలో ముందస్తు అంచనా ప్రకారం ప్రాంతాల వారీగా వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా సూచనలు రైతుసేవా కేంద్రం పరిధిలోని వ్యవసాయ, అనుబంధ శాఖల సిబ్బంది సహకార, నీటి సంఘాల సభ్యులతో కలిసి నిర్దిష్ట కార్యాచరణ చేపట్టనున్నారు. ప్రకృతి వ్యవసాయ విధానాలపై రైతులకు అవగాహన కల్పించడం. వర్షాభావం, ఎండతీవ్రత ఎక్కువగా ఉన్న పరిస్థితుల్లో నేల, నీరును సంరక్షించే వివిధ ప్రకృతి వ్యవసాయ విధానాలపై అవగాహన కల్పించడం వ్యవసాయ రంగంపై గల్ఫ్ యుద్ధ ప్రభావం, ఎల్‌నినో ఏర్పడనున్న నేపథ్యంలో వ్యవసాయ రంగంలో ప్రతికూల అంశాలను సమర్దంగా ఎదుర్కొనేందుకు, రైతులను అప్రమత్తం చేయడానికి 'రైతన్నా.. మీ కోసం' వేదికగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు...తొలకరికి ముందు వేసవి చినుకులను సద్వినియోగం చేసుకుని, 32రకాల విత్తనాలతో పశుగ్రాసాల సాగు, భూమిలో సేంద్రియ నిల్వలు పెంచి, తేమతో కూడిన పోషకాలు నిల్వ చేయడం, వర్షాకాలానికి ముందు సాగు చేయదగిన పంటలు వేయడం వంటి చర్యలపై రైతులకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమం లో గ్రామ పార్టీ అధ్యక్షుడు మరసు నాసరయ్య మిల్లు వెంకటేశ్వర్లు ం.రాముడు , డి.2వ యోగయ్య , ం.సుబ్బారాయుడు వ ంరియు స్వర్ణగ్రామ సచివాలయం సిబ్బంది అధికారులు పాల్గొన్నారు.

# గొల్లలగుంటలోరైతన్నా మీకోసం వారోత్సవాల ప్రారంభించిన జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్

రైతుల ఇంటివద్దకే వెళ్ళి ప్రభుత్వం రూపొందించిన పంచ సూత్రాలను వివరించి వారి సమస్యలు స్వయంగా అడిగి తెలుసుకున్న జ్యోతుల నవీన్





**కాకినాడ జిల్లా జగ్గంపేట మార్చి 16 (అఖండ భూమి న్యూస్):** "వ్యవసాయాన్ని లాభసాటిగా మారుస్తూ, ప్రతి రైతుకు ఆర్థిక అభివృద్ధితో పాటు సంక్షేమాన్ని అందించేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని, అందుకోసం ప్రత్యేకంగా రూపొందించిన పంచ సూత్రాలను "రైతన్నా, మీకోసం" కార్యక్రమం ద్వారా రైతులకు చేరువ చేస్తున్నట్లు కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు, జగ్గంపేట నియోజకవర్గం అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతుల నవీన్ తెలియజేశారు. జగ్గంపేట మండలం గొల్లలగుంట గ్రామంలో సోమవారం జరిగిన "రైతన్నా...మీకోసం" కార్యక్రమంలో ముఖ్య అతిథుగా పాల్గొన్నారు. వ్యవసాయ శాఖ ఏడి గరిమెళ్ల శ్రీనివాస్, మండల వ్యవసాయ అధికారి ఎస్ నరసింహం, ఉద్యాన అధికారిని శ్రీవల్లి తో కలిసి గ్రామంలోని పలువురు రైతుల ఇంటి వద్దకు వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న రైతు సంక్షేమ కార్యక్రమాలను, రైతన్న మీకోసం కార్యక్రమం విశిష్టతను, ఇప్పుడు పీఎం కిసాన్ 2000 రూపాయలు అన్నదాత సుఖీభవ 4000 రూపాయలు సొమ్మును అందజేయడం జరిగింది అని ప్రభుత్వం రూపొందించిన పంచ సూత్రాల ప్రాముఖ్యతను స్వయంగా వివరించారు..కూటమి ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం అమలు చేస్తున్న పలు పథకాలను వివరించడంతోపాటు స్వయంగా వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అన్నదాత సుఖీభవ పథకం కింద మూడు విడతల వారీగా రైతులకు డబ్బులు అందాయా లేదా అనే విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. రైతుల సమస్యలను కూడా తెలుసుకుంటూ, రైతు సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం అన్ని విధాల అండగా నిలుస్తుందని తెలిపారు. ఈ ఆరువేల రూపాయల సహాయం వల్ల కోతల జరుగుతున్న ఈ సమయంలో పంట పనులకు ఈ సొమ్ము ఎంతోఉపయోగపడుతుందని రైతులు సంతోషం వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో జీను మణిబాబు, బుర్రి సత్తిబాబు, దేవరపల్లి మూర్తి, పాండ్రంగి రాంబాబు, రాయి సాయి, మండపాక అప్పన్న దొర, చింతాకులఈశ్వరరావు, రాయుడు గోవిందు, తిరుమల రాజు మురళి రాజు, దంగేటి జగన్నాథం, కులుకులూరి కృష్ణంరాజు, చిత్రపు బాబు, కలిదిండి శేఖర్ రాజు, వైభోగుల రామకృష్ణుడు, గొల్లవిల్లి రాంబాబు, రాయుడు రామకృష్ణ, రేగుళ్ల రమణ, గంజా శివన్నారాయణ అధిక సంఖ్యలో రైతులు మహిళలు పాల్గొన్నారు.

## విత్తనాల ఎంపీకుకపై రైతులకు అవగాహన

వ్యవసాయ అధికారి శివరాం ప్రసాద్



**కొయ్యూరు అల్లూరి జిల్లా మార్చి 16 (అఖండ భూమి న్యూస్):** రైతులకు విత్తనాలు ఎంపిక నుండి సాగునీటి వాడకం నీటి భద్రత డిమాండ్ ఆధారిత పంటలు ఫుడ్ ప్రాసెసింగ్ పై అవగాహన కలిగి ఉండాలని కొయ్యూరు వ్యవసాయ అధికారి పి. శివరాం ప్రసాద్ పేర్కొన్నారు. సోమవారం నుండి మండలంలో అన్ని రైతు సేవా కేంద్రాల పరిధిలో ఉన్న గ్రామాల్లో రైతన్న మీకోసం కార్యక్రమం ప్రారంభించడం జరిగిందని తెలిపారు. చిట్టెంపాడు, బంగారమ్మ పేట లో నిర్వహించిన కార్యక్రమాలను వ్యవసాయ అధికారి పరిశీలించారు రైతులకు వ్యవసాయ సాగుపై అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో సచివాలయ వ్యవసాయ, ఉద్యాన సహాయ అధికారులు ప్రకృతి వ్యవసాయం సిబ్బంది స్థానిక స్థానిక ప్రతినిధులు పాల్గొన్నారు

## బిజెపి మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శిగా గౌరీ పార్వతి



**కొయ్యూరు, అల్లూరి జిల్లా మార్చి 16 (అఖండ భూమి న్యూస్):** భారతీయ జనతా పార్టీ అల్లూరి జిల్లా మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శిగా కొయ్యూరు మండలానికి చెందిన జుర్రా గౌరీ పార్వతి నియమితులయ్యారు. జిల్లా పార్టీ అధ్యక్షురాలు మఠం శాంతకుమారి ఆదేశాల మేర మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు కేజియరాణి మహిళా మోర్చా జిల్లా నూతన కార్యవర్గ ఏర్పాటుకు చర్యలు చేపట్టారు. దీనిలో భాగంగా కొయ్యూరు మండలానికి చెందిన జుర్రా గౌరీ పార్వతిని మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమిస్తూ ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా గౌరీ పార్వతి మాట్లాడుతూ తనపై నమ్మకంతో జిల్లా ప్రధాన కార్యదర్శి బాధ్యతను అప్పగించిన పార్టీ పెద్దల నమ్మకాన్ని వమ్ము చేయకుండా కష్టపడి పని చేస్తానని పేర్కొన్నారు. మండలంతో పాటు జిల్లాలో పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. తనకి అవకాశం కల్పించిన పార్టీ పెద్దలకు ఆమె ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. బిజెపితోనే రాష్ట్ర దేశ అభివృద్ధి సాధ్యమని ప్రధాని నరేంద్ర మోడీ సారథ్యంలో పార్టీ రాష్ట్ర జిల్లా నాయకుల సహాయ సహకారాలతో పార్టీ బలోపేతానికి మన్యం సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని ఆమె పేర్కొన్నారు.

## నందికొట్కూరు పురపాలక సంఘంలో శిలాఫలకం వివాదం...!! ప్రారంభోత్సవానికి ముందే తొలగింపు...!!




**నందికొట్కూరు మార్చి 16 (అఖండ భూమి న్యూస్):** నంద్యాల జిల్లా నందికొట్కూరు మున్సిపాలిటీ పాలకవర్గం శిలాఫలకం ప్రారంభోత్సవానికి ముందే వివాదం నెలకొంది.సోమవారం ప్రారంభించాల్సిన శిలాఫలకంలో పేర్ల గందరగోళం బయటపడడంతో మున్సిపల్ అధికారులు దాన్ని తొలగించడం జరిగింది.కొంతమంది రాజకీయ నాయకుల పేర్లు శిలాఫలకంలో లేకపోవడం,మరికొంతమంది పేర్లు తప్పుగా ముద్రించబడినట్లు గుర్తించడంతో ఈ వివాదం చెలరేగింది.నందికొట్కూరు పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన శిలాఫలకం ప్రారంభోత్సవానికి ముందే తొలగించడంతో రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.పేర్లు లేకపోవడంపై కొంతమంది కౌన్సిలర్లు అసంతృప్తి వ్యక్తం చేసినట్లు సమాచారం.ఈ నెల17వ తేదీతో ప్రస్తుత కౌన్సిలర్ల పదవీకాలం ముగియనున్న నేపథ్యంలో చివరి రోజుల్లోనే ఈ వివాదం తలెత్తడం విశేషంగా మారింది.పురపాలక సంఘం పాలకవర్గం శిలాఫలకంలో ఎవరి పేర్లు ఉండాలి,ఎవరి పేర్లు లేకపోవాలి అనే అంశంపై అధికార పార్టీ లోపలే చర్చలు సాగుతున్నట్లు తెలుస్తోంది.అధికారులు తొందరపాటుగా శిలాఫలకం తయారు చేయడంతో తప్పులు జరిగాయని స్థానికంగా విమర్శలు వినిపిస్తున్నాయి.మరోవైపు రాజకీయ ఒత్తిళ్ల మధ్య మున్సిపల్ అధికారులు శిలాఫలకాన్ని తొలగించినట్లు సమాచారం.ఈ ఘటనతో మున్సిపాలిటీలో రాజకీయ ఉద్రిక్తత నెలకొంది.ప్రస్తుతం శిలాఫలకాన్ని సవరించి మళ్లీ ఏర్పాటు చేయడానికి అధికారులు చర్యలు చేపడుతున్నట్లు తెలిసింది.అయితే శిలాఫలకం మళ్లీ ఎప్పుడు ఏర్పాటు చేస్తారన్నది ఆసక్తికరంగా మారింది.నందికొట్కూరు పట్టణ ప్రజల్లోనూ ఈ ఘటన చర్చనీయాంశంగా మారింది.

## పేదరిక నిర్మూలన దృష్టిలో పెట్టుకొని ఉచిత వైద్య శిబిరం..!!

ముఖ్య అతిథిగా..!! నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త.జయసూర్య....!!




**నందికొట్కూరు మార్చి 16 (అఖండ భూమి న్యూస్):** నంద్యాల జిల్లా నందికొట్కూరు నియోజకవర్గం పాములపాడు మండలం బానకచర్ల గ్రామం ఆవుల.పుల్లారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా మరియు ఉదయానంద హాస్పిటల్స్ నంద్యాల వాళ్ళు ఏర్పాటు చేసిన గ్రోమోర్ గ్రామ్ కమ్యూనిటీ,ఆధ్వర్యంలో,ఉచిత మెడికల్ క్యాంప్ నిర్వహించిన బానకచర్ల గ్రామ సర్పంచ్ ఆవుల.జయసుధ ఆహ్వానం మేరకు నందికొట్కూరు శాసనసభ్యులు గిత్త.జయసూర్య ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించడం జరిగింది.ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదరిక నిర్మూలన దృష్టిలో పెట్టుకొని వైద్య సహాయం,పేదలకు ఆవుల.పుల్లారెడ్డి ట్రస్ట్‌ను ఏర్పాటు చేసి,సేవలందిస్తున్న వారికి నా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కన్వీనర్ రవీంద్రారెడ్డి,ఆవుల.నారాయణ రెడ్డి,క్లస్టర్ ఇంచార్జ్ హరినాథ్ రెడ్డి,వెంకటేశ్వర్ రావు,కన్వీనర్ లింగస్వామి గౌడ్,క్లస్టర్ ఇంచార్జ్ నారపు రెడ్డి,సొసైటీ చైర్మన్ గోవిందు,మూర్తుజావాలి,కాంత రెడ్డి,గజ్జెల.భాస్కర్ రెడ్డి,కృష్ణారెడ్డి,మల్లేశ్వర్ రెడ్డి,వరప్రసాద్,రుద్రవరం.సురేష్,కరీం బాష,వెంకటేశ్వర్ రెడ్డి,నరసింహుడు,అమర్నాథ్,జూటూరు రామస్వామి,తదితరులు పాల్గొన్నారు.

అఖండ భూమి

మంగళవారం 17- 03 - 2026

# నందికొట్కూరు లోపదో తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రారంభం..!!

ఏప్రిల్ 1 వరకు కొనసాగనున్న పరీక్షలు...!!

కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు..!!

కేంద్రాల వద్ద 144 సెక్షన్..!!

అన్ని మౌలిక సదుపాయాల ఏర్పాటు..!!

ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం..!!



**నందికొట్కూరు మార్చి 16 (అఖండ భూమి న్యూస్):** నందికొట్కూరు పట్టణ వ్యాప్తంగా విద్యార్థుల భవిష్యత్తును నిర్ణయించే పదో తరగతి పబ్లిక్ పరీక్షలు నేటి నుంచి ప్రారంభమయ్యాయి.ఏప్రిల్ 1వ తేదీ వరకు కొనసాగనున్న ఈ పరీక్షల కోసం ప్రభుత్వం విస్తృత ఏర్పాట్లు చేసింది.విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసేలా విద్యాశాఖ పర్యవేక్షణలో కట్టుదిట్టమైన భద్రతా చర్యలు అమలు చేస్తున్నారు.ప్రశ్నపత్రాల భద్రత నుంచి పరీక్షా కేంద్రాల నిర్వహణ వరకు ప్రతి అంశాన్ని అధికారులు నిశితంగా పర్యవేక్షిస్తున్నారు.నందికొట్కూరు మండలంలో భారీ ఏర్పాట్లు.నందికొట్కూరు మండలంలో జరిగిన పదవ తరగతి మొదటిరోజు పరీక్షలకు 17 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు ఎం.ఈ.ఓ రామిరెడ్డి తెలిపారు.మండలంలోని ఏడు పరీక్ష కేంద్రాల్లో మొత్తం1428 మంది విద్యార్థులు రిజిస్టర్ చేసుకోగా,1411 మంది పరీక్షకు హాజరయ్యారు. గైర్హాజరైన వారి వివరాలను విద్యాశాఖ ఉన్నతాధికారులకు నివేదించినట్లు ఆయన వెల్లడించారు.పరీక్షలు ప్రశాంతంగా జరిగినట్లు విద్యాధికారి స్పష్టం చేశారు.ప్రతి కేంద్రంలో అవసరమైన సౌకర్యాలు,పర్యవేక్షణ కోసం ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు.పరీక్షల్లో ఎలాంటి అవకతవకలు జరగకుండా ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు చేపట్టింది.ఇందుకోసం ప్రత్యేకంగా ఫ్లయింగ్ స్క్వాడ్లు,మొబైల్ స్క్వాడ్ టీంలు నియమించారు.సెన్సిటివ్‌గా గుర్తించిన కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి పర్యవేక్షణ మరింత కట్టుదిట్టం చేశారు.పరీక్షల సమయంలో ప్రశాంత వాతావరణం ఉండేలా అన్ని పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేస్తున్నారు.కేంద్రానికి 1000 మీటర్ల పరిధిలో ఉన్న జిరాక్స్ సెంటర్లను మూసివేయాలని అధికారుల ఆదేశాలు జారీ అయ్యాయి.అలాగే విద్యార్థులు,సిబ్బంది తప్ప ఇతరులకు కేంద్రాల వద్ద గుమిగూడకుండా అర్బన్ సీ.ఐ ప్రవీణ్ కుమార్ రెడ్డి ఎస్.ఐ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో పోలీసులు ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేశారు.పరీక్షలకు హాజరయ్యే విద్యార్థుల సౌకర్యార్థం హాల్ టికెట్ చూపితే ఏపీఎస్ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించారు.అవసరమైన చోట అదనపు ప్రత్యేక బస్సులు కూడా నడుపుతున్నారు.దీంతో గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు పెద్ద ఉపశమనం లభించనుంది.పరీక్షలు ప్రతిరోజు ఉదయం 9:30 గంటలకు ప్రారంభమవుతాయి.విద్యార్థులను ఉదయం 8:30 గంటల నుంచే పరీక్షా కేంద్రాల్లోకి అనుమతిస్తారు.అనుకోని పరిస్థితుల్లో ఆలస్యమైన విద్యార్థుల కోసం అధికారులు 30 నిమిషాల గ్రేస్ పీరియడ్ కూడా ప్రకటించారు.వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ప్రతి పరీక్షా కేంద్రం వద్ద తాగునీరు,ఓఆర్ఎస్ ప్యాకెట్లు,ప్రాథమిక వైద్య సదుపాయాలు ఏర్పాటు చేశారు.అవసరమైతే వెంటనే వైద్య సేవలు అందేలా మెడికల్ క్యాంపులు కూడా ఏర్పాటు చేశారు.పరీక్షా కేంద్రాల్లోకి మొబైల్ ఫోన్లు,స్మార్ట్ వాచ్‌లు,ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు తీసుకురావడం పూర్తిగా నిషేధించారు.ఉల్లంఘన చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు.

# ముగిసిన ఐదేళ్ల మున్సిపల్ ప్రయాణం పదవీకాలం ముగింపు..

చిలకలూరిపేట కౌన్సిల్ హాలులో భావోద్వేగ క్షణాలు





**చిలకలూరిపేట మార్చి 16 (అఖండ భూమి న్యూస్):** అది కేవలం ఒక మున్సిపల్ సమావేశం కాదు.. ఐదేళ్ల పాటు సాగిన ఒక ప్రయాణానికి ముగింపు పలికిన సందర్భం. నిన్నటి వరకు ప్రజా సమస్యలపై గళమెత్తి, విమర్శలు-ప్రతివిమర్శలతో హోరెత్తిన ఆ హాలు.. సోమవారం మాత్రం ఉద్వేగపూరిత వాతావరణానికి వేదికైంది. సోమవారం మైలవరపు గుండయ్య కౌన్సిల్ హాలులో చైర్మన్ షేక్ రఫాని అధ్యక్షతన జరిగిన అత్యవసర సమావేశం సభ్యుల గుండె బరువును ప్రతిబింబించింది.

**రాజకీయాలకు అతీతంగా ఆత్మీయ ఆలింగనం...**

ఈ నెల 17తో కౌన్సిలర్ల పదవీకాలం ముగియనుంది. సరిగ్గా ఒక రోజు ముందు జరిగిన చివరి సమావేశం కావడంతో, రేపటి నుంచి తామంతా ఒక్క చోట కలిసే అవకాశం ఉండదన్న సత్యాన్ని తలుచుకుని సభ్యులు భావోద్వేగానికి గురయ్యారు. పార్టీ సిద్ధాంతాలు, నాయకుల గొప్పతనం గురించి అప్పటిదాకా వాదించుకున్న సభ్యులు.. చివరికి ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకుంటూ వీడ్కోలు చెప్పుకున్నారు.

**కన్నీటి పర్యంతమైన మహిళా కౌన్సిలర్**

ఈ ఐదేళ్ల కాలంలో ప్రజలకు సేవ చేసే అవకాశం కల్పించిన వ్యక్తి ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు అని, సహకరించిన తోటి సభ్యులకు ధన్యవాదాలు తెలుపుతూ టీడీపీ మహిళా కౌన్సిలర్ కూనల కన్నీటి పర్యంతమయ్యారు. పదవి ఉన్నా లేకపోయినా ప్రజల గుండెల్లో తమకు దక్కిన స్థానం మరువలేదని ఆమె గుర్తు చేసుకున్నారు.

**తప్పులుంటే క్షమించండి...**

ప్రజల సమస్యలు ప్రస్తావించే క్రమంలో అధికారుల పట్ల, తోటి కౌన్సిలర్ల పట్ల తాను దురుసుగా ప్రవర్తించి ఉన్నా, మాటలు తూలి ఉన్నా క్షమించాలని వైస్ చైర్మన్ వలేటి వెంకటేశ్వర్లు అన్నారు. ఐదేళ్ల పాలనలో తనకు సహకరించిన చైర్మన్ షేక్ రఫానికి, అధికారులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. మన హయాంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు...చైర్మన్ రఫాని గత ఐదు సంవత్సరాలుగా కలిసి కట్టుగా నిలిచి ప్రజా సమస్యలపై చర్చించారని, అధికారులు సహకరించారని మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని చెప్పారు. ఐదు సంవత్సరాల కాలంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని గుర్తు చేశారు. మున్సిపాలిటీ సెలక్షన్‌గా మారిందని, త్యాగధనులు డాక్టర్ జాన్‌డేవిడ్ రోడ్డుగా నామకరణం చేసి సముచిత స్థానం కల్పించామని, ఐదు సంవత్సరాల కాలంలో నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకున్నామని వెల్లడించారు. పదో వార్డు కౌన్సిలర్ బేరింగ్ మౌలాలి, మరి కొందరు కౌన్సిలర్లు కుక్కల, తాగునీటి సమస్యలపై ప్రస్తావించారు. కేవలం కౌన్సిలర్లే కాకుండా, ఐదేళ్ల పాటు వారితో కలిసి పనిచేసిన మున్సిపల్ అధికారులు సైతం ఆ జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఉద్వేగానికి లోనయ్యారు. మున్సిపల్ కమిషనర్ పి శ్రీహరిబాబు, డీఈఈ షేక్ అబ్దుల్ రహీం తమ అనుభవాలను పంచుకొని, కౌన్సిల్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ముందుగా ఇటీవల మృతి చెందిన ఏఎంజీ వ్యవస్థాపకుడు డాక్టర్ జాన్‌డేవిడ్ కుమార్తె పెర్సీ స్వరూప మృతి పట్ల సభ సంతాపం ప్రకటించింది. అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి కౌన్సిల్ సభ్యులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.



# ఈనెల 18న రామనాపల్లిలో ఉచిత మెగా పశు వైద్య శిబిరం

చింతపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ "కిల్లోఊర్మిళ "



చైర్ పర్సన్, వ్యవసాయ మార్కెట్ కమిటీ, చింతపల్లి

**కొయ్యూరు అల్లూరి జిల్లా మార్చి 16 (అఖండ భూమి న్యూస్):** ఈనెల 18న మండలంలో రామనాపల్లి గ్రామంలో చింతపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆర్థిక సహాయంతో ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించినట్లు ఏఎంసీ చైర్మన్ కిల్లో ఊర్మిల, కార్యదర్శి సమరెడ్డి జగ్గన్న తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 18 ఉదయం 7 గంటల నుండి మెగా ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నామని ఈ శిబిరంలో పశు వైద్యులు పాల్గొంటారని తెలిపారు. రామనాపల్లి కితలోవ పరిసర ప్రాంత ప్రజలు పశువులు మేకలు గొర్రెలు కోళ్లు తీసుకొచ్చినట్లయితే వాటిని పరీక్షించి అవసరమైన మందులు ఇంజక్షన్లు యాక్షన్ లో వేయడం జరుగుతుందని వారు తెలిపారు. కావున ప్రజలందరూ ఈ ఉచిత మెగా వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు ఈ సందర్భంగా కోరారు.

# ఇంటి దొంగతనం కేసులో వ్యక్తి అరెస్టు -- వెండి పట్టీలు, నగదు స్వాధీనం



**గోకవరం, మార్చి 16 (అఖండ భూమి న్యూస్):** గోకవరం మండలం కొత్తపల్లి గ్రామంలో జరిగిన ఇంటి దొంగతనం కేసులో ఒక వ్యక్తిని పోలీసులు అరెస్టు చేశారు. నిందితుడి వద్ద నుంచి ఒక జత వెండి పట్టీలు, రూ.18 వేల నగదు స్వాధీనం చేసుకున్నట్లు గోకవరం ఎస్ఐ వి.ఎన్.వి. పవన్ కుమార్ తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, ఫిబ్రవరి 17వ తేదీ ఉదయం సుమారు 7 గంటల సమయంలో కొత్తపల్లి గ్రామంలోని పెట్రోల్ బంకు సమీపంలో నివసించే గంజా పార్వతి ఇంట్లో ఈ దొంగతనం జరిగింది. ఇంటి యజమాని లేని సమయంలో గోకవరం గ్రామం సంజీవ్ నగర్‌కు చెందిన పెరుమళ్ళ రాజేష్ (25) ఇంటిలోకి చొరబడి బీరువాలో ఉంచిన ఒక జత బంగారు చెవిపోగులు, బంగారు శతమానాలు, రెండు జతల వెండి పట్టీలు, సెల్ ఫోన్ మరియు కొంత నగదును దొంగిలించి పరారయ్యాడు.ఈ ఘటనపై బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. నార్త్ జోన్ ఇన్‌చార్జ్ డీఎస్పీ రామకృష్ణ ఆదేశాల మేరకు కోరుకొండ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎస్.వి.వి.ఎస్. మూర్తి పర్యవేక్షణలో గోకవరం ఎస్ఐ మరియు సిబ్బంది విస్తృతంగా విచారణ చేపట్టారు. సీసీ కెమెరా దృశ్యాల ఆధారంగా నిందితుడిని గుర్తించి అరెస్ట్ చేశారు. నిందితుడి వద్ద నుంచి ఒక జత వెండి పట్టీలు మరియు రూ.18 వేల నగదును స్వాధీనం చేసుకున్నారు. అనంతరం నిందితుడిని కోర్టులో హాజరుపరచి రిమాండ్‌కు పంపినట్లు పోలీసులు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ వేసవి కాలంలో దొంగతనాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉండటంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఇంటి బయట నిద్రించే వారు తమ ఇళ్లకు తాళాలు వేసుకోవాలని, అలాగే ఊరు వెళ్లే సమయంలో ఇంట్లో ఎవరూ లేని పరిస్థితిలో పోలీసుల లాక్‌డ్ హౌస్ మానిటరింగ్ వ్యవస్థ ద్వారా పోలీస్ నిఘా సేవలను వినియోగించుకోవాలని సూచించారు.

# కర్షకుడికి గుర్తింపు...సేవకు మరో ప్రేరణ.

బహుజన సాహితీ కర్షక అవార్డుకు అందుకున్న బీజేపీ జిల్లా మోర్చా మాజి నాయకులు.



**రంగారెడ్డి మార్చి 16 (అఖండ భూమి న్యూస్):** కర్షకుడికి గుర్తింపు...సేవకు మరో ప్రేరణ గా నిలిచారు బీజేపీ సీనియర్ నాయకులు,రంగారెడ్డి జిల్లా బీజేపీ మాజి మోర్చా అధ్యక్షులు,కమ్మదనం ప్రస్తుత వార్డు సభ్యులు ఎన్నం నారాయణ రెడ్డి సోమవారం సర్పంచ్ తిరుపతిలో బీఎస్ఏ జాతీయ అధ్యక్షుడు నల్లా రాధాకృష్ణ,డాక్టర్ యూ.సుబ్రహ్మణ్యం చేతుల మీదుగా అందుకోవడం జరిగిందని మీడియా కు తెలిపారు.ఈ సందర్భంగా నారాయణ రెడ్డి మాట్లాడుతూ స్థానిక సమస్యల పరిష్కారం,గ్రామాభివృద్ధి, మరియు సాహితీ సేవల కోసం ఈ అవార్డును ఆయనకు ప్రదానం చేశారు.సామాజిక సేవలను గుర్తించి ఆయనకు ఈ ప్రతిష్టాత్మక అవార్డును అందించారన్నారు.రైతులకు,ప్రజలకు ఎన్నో రకాల సేవా కార్యక్రమాలు నిర్వహించడం వల్లనే అవార్డు రావడం సంతోషం ఉందన్నారు.

# ఐసిడిఎస్ సిడిపివో పద్మావతి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు






**ప్రత్తిపాడు,(అఖండభూమి న్యూస్ మార్చి 16):** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం ఒమ్మంగి గ్రామంలో ఐసిడిఎస్ సిడిపిఓ పద్మావతి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పౌష్టికాహారం విలువలపై న్యూట్రీషియన్ ఫుడ్ తయారీపై అవగాహన నిర్వహించారు.వంటలు, పౌష్టికాహారం తయారు చేయడంలో మహిళలతో పాటు పురుషులు పోటీపడ్డారు.న్యూట్రిషన్ ఫుడ్ తయారీలో పురుషులు తమ సత్తా చాటుకున్నారు.విజేతలకు పద్మావతి చేతుల మీదగా బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా ఆరు అంగన్వాడి కేంద్రాలలో బాలింతలకు సీమంతాలు నిర్వహించారు.ఈ సందర్భంగా సిడిపిఓ పద్మావతి మాట్లాడుతూ బాల్య వివాహ నిర్మూలన దిశగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని సూచించారు.అంగన్వాడీ సెంటర్లో అందించే న్యూట్రీషియన్ పౌష్టికాహారం వల్ల కలిగే ప్రయోజనాలు వివరించారు.ఈ కార్యక్రమంలో నాయకులు సత్యంశెట్టి సీతబాబు,కొప్పన నాని,ఐసిడిఎస్ సూపర్వైజర్లు మంగారత్నం,నూకరత్నం,జే నాగమణి,అంగన్వాడి వర్కర్స్ సురేఖ,సూర్యకుమారి,శేషారత్నం, జ్యోతి,వెంకటలక్ష్మి,సత్యవేణి,పలువురు గ్రామ ప్రజలు పాల్గొన్నారు...

# రైతులను అన్ని విధాల ఆదుకుంటున్న ఏకైక ప్రభుత్వం ఎన్డీఏ కూటమి ప్రభుత్వం... రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ పోతుల మోహనరావు






**కాకినాడ జిల్లా గండేపల్లి మార్చి 16 (అఖండ భూమి న్యూస్):** గండేపల్లి మండలం సింగరంపాలెం గ్రామంలో రైతన్న మీకోసం కార్యక్రమాన్ని రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ పోతుల మోహనరావు ప్రారంభించి వ్యవసాయ అధికారులతో కలిసి ఇంటింటికి వెళ్లిరైతులకి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మూడో విడతగా పిఎం కిసాన్ 2000 అన్నదాత సుఖీభవ 4000 సొమ్మును అందజేయడం జరిగింది. కోతలు జరుగుతున్న ఈ సమయంలో పంట పనులకు ఈ ఆదాయం ఎంతో ఉపయోగపడుతుందని రైతుల సంతోషం వ్యక్తపరుస్తున్నారు. ఈ సందర్భంగా మోహనరావు మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి 14000 కేంద్ర ప్రభుత్వం నుంచి 6000 రూపాయలు, 2025-26 సంవత్సరానికి అందించడం జరిగింది . రైతులకి ఈ సొమ్ము చెల్లించడంతోపాటు పంటకాలంలో ఉన్న ఇబ్బందులు మెరుగైన వ్యవసాయం చేయడానికి సలహాలు సేకరించడానికి రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ అధికారులందరినీ గ్రామాల్లో పర్యటించాల్సిందిగా వారితో చర్చలు జరపాల్సిందిగా రోజుకి 90 మంది రైతులని కలిసి వారిని చైతన్యపరచాల్సిందిగా ఆదేశాలు ఇచ్చారు అని ఆయన తెలియజేశారు. గండేపల్లి లో గ్రామ టిడిపి అధ్యక్షులు బొల్లంరెడ్డి రామకృష్ణ ఆధ్వర్యంలో రైతన్న మీకోసం కార్యక్రమాన్ని ప్రారంభించి ఇంటింటికి వెళ్లి రైతుల సమస్యలు తెలుసుకుని అన్నదాత సుఖీభవ నిధులను అందించారు. ఈ కార్యక్రమంలో అక్కిన సుదర్శన్ రావు, వాళ్ల చంద్రావు, సుబ్బయ్య, దాట్ల రాజు, ఆళ్ల సత్తిబాబు, పైల వెంకన్న, చిటికెల కన్నబాబు పెనుగాడి నాగరాజు, సనుమూరి అప్పారావు, కోప్పుల సూర్యారావు, సత్యనారాయణ, మండల వ్యవసాయ అధికారిని లక్ష్మి అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# తుగ్గలిలో ఘనంగా అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి.



**తుగ్గలి మార్చు 16 (అఖండ భూమి న్యూస్:-)** మండల కేంద్రమైన తుగ్గలిలో సోమవారం అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. తుగ్గలి తహసిల్దార్ కార్యాలయం మరియు ఎంపీడీవో కార్యాలయాలలో ఈ సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రవి, ఎంపీడీవో విశ్వమోహన్ కలిసి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన జీవితం, త్యాగం గురించి అధికారులు స్మరించుకున్నారు. ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం పొట్టి శ్రీరాములు చేపట్టిన నిరాహార దీక్ష మరియు ఆయన చేసిన ప్రాణత్యాగం తెలుగు ప్రజల చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందని పేర్కొన్నారు.తెలుగు ప్రజల స్వాభిమానానికి, ఆంధ్ర రాష్ట్ర అవతరణకు ఆయన చేసిన త్యాగం ఎప్పటికీ మరువలేనిదని అధికారులు తెలిపారు. యువత ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకుని సమాజ సేవలో ముందుకు రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యూఆర్‌డీఓ శ్రీహరి, జొన్నగిరి సర్పంచ్ ఓబులేష్, కార్యాలయ సిబ్బంది మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# అమరజీవి పొట్టి శ్రీరాములు గారి జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు

రేపల్లె వైఎస్ఆర్సిపి నియోజకవర్గ సమన్వయకర్త పిట నాగ మోహన్ కృష్ణ.



**( రేపల్లె నియోజకవర్గ ఇంచార్జి: సిహెచ్ రాంబాబు. చెరుకుపల్లి మార్చి 16 అఖండ భూమి న్యూస్ )** ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం మహనీయుడు పొట్టి శ్రీరాములు త్యాగం ప్రతి తరానికి ఆదర్శనీయమని పిట నాగమోహన్ కృష్ణ అన్నారు. పొట్టి శ్రీరాములు 125వ జయంతి సందర్భంగా రేపల్లె పట్టణం నందు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. 58 రోజులపాటు కఠిన నిరాహార దీక్ష చేసి తన ప్రాణాలను సైతం పణంగా పెట్టి ఆంధ్ర రాష్ట్రాన్ని తీసుకువచ్చిన ఘనత పొట్టి శ్రీరాములు కి దక్కుతుందని పిట నాగమోహన కృష్ణ.అన్నారు

# ఇంటి చోరీ కేసులో వ్యక్తి అరెస్టు

1 జత వెండి పట్టీలు, రూ. 18 వేలు నగదు స్వాధీనం



**గోకవరం మార్చి 16 (అఖండ భూమి న్యూస్):** గోకవరం మండలం కొత్తపల్లి గ్రామంలోని పెట్రోల్ బంకు దగ్గర్లోని ఒక ఇంటిలో జరిగిన దొంగతనం కేసులో గోకవరం గ్రామం సంజీవ్ నగర్ కు చెందిన పెరుమళ్ళ రాజేష్ ఏ రాజు, నా/శీ బాపిరాజు, ఖా/25 తీం అనువానిని అరెస్టు చేసినట్లు గోకవరం ఎస్సై వి. ఎన్. వి. పవన్ కుమార్ సోమవారం తెలిపారు. ది.వి. 17-02-2025 తేదీ ఉదయం 7 గం!! ల ప్రాంతంలో కొత్తపల్లి గ్రామ పెట్రోల్ బంకు దగ్గర్లోని ఫిర్యాది గంజా పార్వతి ఇంట్లోనికి, ఆమె లేని సమయంలో దుండగు రాజేష్ చొరబడి ఆమె ఇంటిలోని బీరువాలోని 1 జత బంగారు చెవిలీలు, బంగారు శతమానాలు, 2 జతల వెండి పట్టీలు, సెల్ ఫోన్ మరియు కొంత నగదును దొంగిలించుకునిపోగా, ఆమె ఫిర్యాదు పై కేసు నమోదు చేసి, నార్త్ జోన్ ఇన్-ఛార్జ్ డీఎస్పీ రామకృష్ణ ఉత్తర్వులు మేరకు కోరుకొండ సి. ఐ ఎస్.వి.వి.ఎస్. మూర్తి ఆధ్వర్యంలో ఎస్సై మరియు అతని సిబ్బంది విస్తృత దర్యాప్తు మరియు నిఘాతో సీసీ కెమెరా ఫుటేజ్ ఆధారంగా ముద్దాయిని గుర్తించి, అరెస్టు చేసి అతని నుండి 1 జత వెండి పట్టీలు, రూ. 18 వేలు నగదు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అనంతరం ముద్దాయిని రిమాండ్ నిమిత్తం కోర్టులో హాజరుపరిచినట్లు ఆయన తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి కాలం సమీపిస్తున్న తరుణంలో దొంగతనాలు జరిగే ఆస్కారం ఎక్కువ ఉంటుందని, ఇంటి బయట నిద్రించేవారు తమ ఇళ్లకు సక్రమంగా తాళాలు వేసుకుని, తగు జాగ్రత్తలు తీసుకోవాలని, అదే విధంగా ఊరు వెళ్తూ, ఇంటిలో ఎవరూ లేని సమయంలో పోలీస్ నిఘా ఎల్. హెచ్. ఎం.ఎస్ (లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టమ్)తో ప్రజలు వారి ఇళ్ళకు పోలీస్ నిఘా మరియు రక్షణ సౌకర్యాన్ని పొందాలని ఆయన సూచించారు.

# శ్రీశైలం మండల తాసిల్దార్ కార్యాలయంలో పొట్టి శ్రీరాములు 124 జయంతి



**శ్రీశైలం మార్చి 16 (అఖండ భూమి న్యూస్):** శ్రీశైలం మండల తహసిల్దార్ కార్యాలయం నందు పొట్టి శ్రీరాములు125వ,జయంతి సందర్భంగా వారికి నివాళులు అర్పిస్తూ. శ్రీశైలం మండల తహసిల్దార్ కేవి,శ్రీనివాసులు. మరియు డిప్యూటీ తహసిల్దారు కుమార్. వీ=×,యుగంధర్ రెడ్డి, మరియు, మండల తహసీల్దార్ కార్యాలయం సిబ్బంది హాజరయ్యారు ఆంధ్ర రాష్ట్ర సాధన కొరకు ఆమరణ నిరాహారదీక్ష చేసి, ప్రాణాలర్పించి,అమరజీవి యైన మహాపురుషుడు, పొట్టి శ్రీరాములు,ఆంధ్రు లకు భాషాప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు కారణభూతు డైనవాడు.మహాత్మా గాంధీ బోధించినసత్యము,అహింస, హరిజనోద్ధరణ అనే ఆశయాలకొరకు జీవి తాంతం కృషిచేసిన మహనీయుడు పొట్టి శ్రీరాములు అని మండల తహసిల్దార్ శ్రీనివాసులుకొనియాడారు ఈ కార్యక్రమంలో శ్రీశైలమండల తాసిల్దార్ కార్యాలయం సిబ్బంది పాల్గొనడం జరిగింది

# రాజేంద్రపాలెం పి హెచ్ సి లో బాలికలకు హెచ్ పి వి వ్యాక్షన్

వైద్యాధికారి స్నేహలత రెడ్డి




**కొయ్యూరు అల్లూరి జిల్లా మార్చి 16 (అఖండ భూమి న్యూస్):** గర్భాశయ ముఖద్వారా క్యాన్సర్ నివారణకు 14 ఏళ్ల లోపు బాలికలు తప్పనిసరిగా హెచ్పీవీ వ్యాక్షన్ వేయించుకోవాలని రాజేంద్రపాలెం ప్రభుత్వ విద్యాధికారి స్నేహలతారెడ్డి తెలిపారు. సోమవారం రాజేంద్రపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బాలికలకు హెచ్ పి వి వ్యాక్సిన్ లు వేయడం జరిగిందని వైద్యాధికారి స్నేహలత రెడ్డి తెలిపారు ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ ప్రశాంత్ కుమార్ పిహెచ్ఎన్ భాగ్యవతి హెచ్.వీలు భూలోక, లక్ష్మి ఏఎన్ఎం లుతదితరులు పాల్గొన్నారు

# నూతనంగా వేసిన బోర్లకు పంపుసెట్లు ఏర్పాటు



**మాచవరం మార్చి 16 (అఖండ భూమి న్యూస్)** మండల కేంద్రమైన మాచవరంలో గ్రామపంచాయతీ నిధులతో మాచవరం జిల్లా పరిషత్ హై స్కూల్ వద్ద మరియు ఎస్టీ కాలనీలో అలాగే ఎస్సీ కాలనీలోని స్మశాన వాటికలో ఇటీవల నాలుగు బోర్లను అధికారులు వేయించారు అనంతరం ఈరోజు సోమవారం నూతనంగా వేసిన బోర్లకు పంపుసెట్లను ఏర్పాటు చేశారు .గతంలో ఈ ప్రాంతాల్లో త్రాగునీటికి తీవ్ర ఇబ్బందిగా ఉండేదని గ్రామస్తులు పంచాయతీ దృష్టికి తీసుకు వెళ్లడంతో వెంటనే స్పందించిన పంచాయతీ డెవలప్మెంట్ ఆఫీసర్ కోటేశ్వరరావు ఆర్డబ్ల్యూఎస్ వారి సహకారంతో వెంటనే బోర్లను వేయించారు. వీటికి పంపు సెట్లు బిగించడంతోనీటికి ఎటువంటి ఇబ్బంది లేదని ఎస్సీ నాయకులు శౌరిబాబు అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాగిడి నరేష్ గ్రామ పెద్దలు కొల్లి కృష్ణమూర్తి పుసులూరి రామయ్య ఎలిసెట్టి నాగేశ్వరరావు డాక్టర్ నరసింహారావు, ఎంపీటీసీ మద్దు కృష్ణ ఆంజనేయులు తాడిగిరి శ్రీనివాసరావు రాగిడి కోటి రత్నం మద్దు కోటేశ్వరరావు కిషోర్

# అగ్ని ప్రమాద బాధితులకు మురళీ కృష్ణంరాజు రూ.30 వేలు ఆర్ధిక సాయం

--గొంది కొత్తపల్లిలో అగ్నిప్రమాదంతో నిరాశ్రయులైన 3 కుటుంబాలు

--ప్రభుత్వం పక్కా గృహాలు నిర్మించాలని ముదునూరి డిమాండ్




**శంఖవరం,మార్చి 16 (అఖండ భూమి న్యూస్):** కాకినాడ జిల్లా శంఖవరం మండలం గొంది కొత్తపల్లి గ్రామంలో ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన మూడు కుటుంబాలకు ఒక్కొక్క కుటుంబానికి రూ.10 వేలు చొప్పున వైసీపీ నరసాపురం పార్లమెంట్ పరిశీలకులు,ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళీ కృష్ణంరాజు ఆర్థిక సహాయం చేశారు.ఈ సందర్భంగా ఆయన బాధిత కుటుంబాలను పరామర్శించి ఓదార్చారు.ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన బాధిత కుటుంబాలకు కూటమి ప్రభుత్వం పట్టించుకోవడం దారుణమన్నారు.బాధితులకు తక్షణమే ఆర్థిక సహాయం చేసి, పక్కా గృహాలు నిర్మించాలని ఆయన డిమాండ్ చేశారు.పేదలకు 3 సెంట్ల ఇళ్ల స్థలం,50 ఏళ్లకే పెన్షన్ వంటి అనేక అబద్ధపు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి మాట తప్పిన మీరు సర్వం కోల్పోయిన ఇటువంటి నిరుపేదలనైనా ఆదుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ ఈగల అప్పారావు,సర్పంచ్ ఈగల విజయదుర్గ,రవికుమార్,వైస్సార్సీపీ సీనియర్ నాయకులు కోన బాబ్జి,కొత్తపల్లి డాక్టర్ యడ్ల సత్యనారాయణ,బౌరువాక గ్రామ సర్పంచ్ దొడ్డి సత్యనారాయణ,గౌరంపేట సర్పంచ్ రామిశెట్టి ఏసుబాబు,పెద్దమల్లాపురం సర్పంచ్ దుర్గాభవాని సుంచెబాబు,గౌరంపేట ఎంపీటీసీ,జువ్వల దొరబాబు,దాడి పుత్రయ్య,యాళ్ల ఏసు బాబు,అంబటి గణేష్ తదితరులు పాల్గొన్నారు

# రైతన్న మీకోసం కార్యక్రమంలో టీడీపీ నాయకులు



**చిలకలూరిపేట మార్చి 16 (అఖండ భూమి న్యూస్):** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం, స్థానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు పర్యవేక్షణలో చిలకలూరిపేట నియోజకవర్గం లో మొదట గా చిలకలూరిపేట మండల పార్టీ అధ్యక్షులు జవ్వాజి మదన్మోహన్ ఆధ్వర్యంలో రూరల్ మండలం పసుమర్రు గ్రామంలో రైతన్న మీకోసం కార్యక్రమంనిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రైతన్న మీకోసం" అనే సంకల్పంతో కూటమి ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నిలబెట్టుకుంటూ ముందుకు సాగుతున్నదని తెలిపారు. అన్నదాత కుటుంబాల్లో ఉగాది పండుగ ఆనందాన్ని తీసుకువచ్చే విధంగా "అన్నదాత సుఖీభవ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. అలాగే వ్యవసాయ రంగ అభివృద్ధి కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై రైతులకు అవగాహన కల్పించారు. ముఖ్యంగా పి.ఎం. కిసాన్ సమ్మాన్ నిధి మరియు అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతులకు అందిస్తున్న పెట్టుబడి సాయం గురించి ఇంటి ఇంటికి తిరిగి కరపత్రాలను అందజేసి వివరించారు.రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం అమలు చేస్తున్న పంచసూత్రాలు గురించి కూడా వివరించారు. నీటి భద్రత కల్పించడం డిమాండ్ ఆధారిత సాగు ప్రోత్సహించడం,సాంకేతిక వ్యవసాయ వినియోగం పెంపొందించడం,ఆహార శుద్ధి పరిశ్రమల విస్తరణ ద్వారా రైతులకు మెరుగైన ధరలు కల్పించడం, రైతులకు ఆర్థిక సాయం అందించడం, వంటి అంశాలను ప్రభుత్వం ప్రాధాన్యతగా తీసుకొని రైతుల అభివృద్ధి కోసం కృషి చేస్తున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరీముల్లా , నియోజకవర్గ సమన్వయకర్త నెల్లూరీ సదాశివరావు నియోజకవర్గ తెలుగు రైతు సంఘం అధ్యక్షులు అంబటి సోంబాబు, కొమరవల్లిపాడు సొసైటీ ప్రెసిడెంట్ కోడె హనుమంతరావు, క్లస్టర్ ఇంచార్జ్ గంజి శ్రీనివాసరావు, గ్రామ పార్టీ అధ్యక్షులు కొడవలి శ్రీనివాసరావు, తెలుగు మహిళా రమాదేవి, మాణిక్యరావు వ్యవసాయ శాఖ అధికారులు, గ్రామ నాయకులు మరియు రైతులు పాల్గొన్నారు.

# కిడ్నీ ఆపరేషన్ చేయించుకున్న బాధితుడిని పరామర్శించిన కంగాటి శ్రీదేవమ్మ.



**తుగ్గలి మార్చి 16 (అఖండ భూమి న్యూస్ :-)** మండల పరిధిలోని చెన్నంపల్లి గ్రామానికి చెందిన శవాసప్ప కిడ్నీ సంబంధిత ఆపరేషన్ చేయించుకుని ప్రస్తుతం కర్నూల్‌లోని కేపీఎస్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ నేపథ్యంలో పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ ఆసుపత్రికి వెళ్లి బాధితుడిని పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. అలాగే శవాసప్పకు మెరుగైన వైద్యం అందించాలని ఆసుపత్రి వైద్యులను కోరారు. బాధితుడు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.ఈ సందర్భంగా అవసరమైన అన్ని వైద్య సదుపాయాలు అందించి రోగి ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని వైద్య సిబ్బందికి సూచించారు.

# ఆకు రాజు పల్లి లో రైతన్న మీకోసం కార్యక్రమం. ఏడి శ్రీకృష్ణదేవరాయలు



**మాచవరం మార్చి 16 (అఖండ భూమి న్యూస్):** మాచవరం మండలం ఆకు రాజు పల్లి కొత్తపాలెం గ్రామంలో సోమవారం రైతన్న మీకోసం కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా పిడుగురాళ్ల వ్యవసాయ ఏడి శ్రీకృష్ణదేవరాయలు మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని సోమవారం నుండి వారం రోజులు పాటు అన్ని గ్రామ రైతు సేవా కేంద్రాల్లో నిర్వహిస్తామన్నారు ఈ కార్యక్రమంలో ౘాజూ ౘా×మీా ౘాౘా ద్వారా ఆయా రైతు సేవ కేంద్రాల్లో ఈ యాప్ ను రైతుల మొబైల్స్ లో డౌన్లోడ్ చేసి రైతులకు కావలసిన పూర్తి సమాచారాన్ని అందజేయాలన్నారు అనంతరం రైతులకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రైతన్న మీకోసం పాంప్లెట్లను పంపిణీ చేశామన్నారు ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రామమ్మ విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ మస్తాన్వలి మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు

# గొలుగొండ కేజీబీవీలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం

-6వ తరగతిలో 40 సీట్లు -- ఇంటర్ మొదటి సంవత్సరంలో 38 సీట్లు ఖాళీ

-ఏప్రిల్ 1లోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేయాలి- ప్రిన్సిపాల్ ఎం.భాను



**గొలుగొండ మార్చి 16 (అఖండ భూమి న్యూస్):** గొలుగొండ కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ)లో 2026--27 విద్యా సంవత్సరానికి సంబంధించి వివిధ తరగతుల్లో ప్రవేశాలకు దరఖాస్తులు కోరుతున్నట్లు ఎస్.ఓ ఎం. భాను సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విద్యా సంవత్సరంలో 6వ తరగతిలో 40 సీట్లు, 10వ తరగతిలో ఒక సీటు, అలాగే ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో 38 సీట్లు ఖాళీగా ఉన్నాయని ఆమె వివరించారు. అర్హత కలిగిన విద్యార్థినులు వచ్చే నెల 1వ తేదీలోపు **https://apkgbv.apcfss.in** వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాలకు చెందిన విద్యార్థినుల కుటుంబ వార్షిక ఆదాయం రూ.1.20 లక్షల లోపు ఉండాలని నిబంధన విధించినట్లు తెలిపారు. విద్యార్థినులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

# ప్రకృతి వ్యవసాయం గంజి శ్రీకాంత్ పై చర్యలు తీసుకోవాలి

కలెక్టరేట్ వద్ద మహిళలు ఆవేదన




**బాపట్ల జిల్లా క్రైమ్ బ్యూరో బడుగు కృష్ణ మార్చి 16 (అఖండ భూమి న్యూస్):** బాపట్ల జిల్లా పిట్టల వాని పాలెం మండలం లోని నాచురల్ పార్మింగ్ ప్రకృతి వ్యవసాయ కేడర్ ఉద్యోగుల రాసుకున్న విన్నపం రైతు సాధికార కు వ్యవసాలన శాఖ వారు సంయుక్తంగా నిర్వహిస్తున్న ఆంధ్ర ప్రదేశ్ కమ్యూనిటీ మేనేజ్ ని పాపింగ్ విభాగంలో ఫార్మర్ మాస్టర్ ట్రైనర్ ఇంటర్నల్ కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్స్ మండలంలో అన్ని క్యాలెండర్స్ కలిపే 20 మంది ఉన్నాము మేము గౌరవ వేతనం తీసుకుంటూ రైతులను ప్రకృతి వ్యవసాయం చేసేలా రైతులకు అవగాహన కల్పిస్తాము ఇప్పుడు మాతోపాటు ఎఫ్ ఏటీఎంగా పనిచేస్తున్న గంజి శ్రీకాంత్ అనే వ్యక్తి మాస్టర్ ట్రైనీగా ఉండి మాపై ఉన్నవి లేనివి కల్పించి డిస్టిక్ ప్రాజెక్టు మేనేజర్ షేక్ అత్తర్ హుస్సేన్ కి తెలియపరుస్తూ మమ్మల్ని కులం పేరుతో దూషిస్తూ మీ మెదడులో చాలా చిన్నవి నీ తలకాయలు రోడ్డుకేసి కొడతానని బెదిరిస్తున్నారు ఈ విషయాన్ని ప్రాజెక్టు డైరెక్టర్ కి తెలియజేస్తామని అనగా మీరిచ్చేది ఏమిటి నాపై కంప్లైంట్ నేనే ప్రాజెక్టు డైరెక్టర్ కి చెప్పి మీకు జీతాలు లేకుండా ప్రాజెక్టులో కూడా లేకుండా చేస్తానని గంజి శ్రీకాంత్ మమ్మల్ని గుంజీలు తీయించి అభ్యాసం కరంగా మాట్లాడుతున్నాడు గంజి శ్రీకాంత్ తమ సామాజిక వర్గానికి చెందిన వారిని ప్రాజెక్టులో క్యాడర్లుగా తీసుకుంటూ మేము అడిగితే మాల ముండలు మీకెందుకు తిడుతున్నాడు శ్రీకాంత్ అనే మాటలు ఇంటి వద్ద తెలిస్తే గోడవలు అవుతాయి. అని భయపడి మా జిల్లా ప్రాజెక్ట్ అధికారికి తెలియజేయగా ఆయన స్పందించలేదని తెలిపారు మీరు చెప్పిది నేను వినను అని ప్రాజెక్ట్ మేనేజర్ షేక్ త్తర్ పాస్సేన్ మమ్ములను తెలికగా మాట్లాడుతున్నారు గంజి శ్రీకాంత్ అనుకూలమైన వారికి ప్రాజెక్టులో ప్రమోషన్ ఇప్పిస్తున్నారు. అవసరమైన ఎనీ టైం మిన్ మోడల్, ఏ గ్రిడ్ మోడల్ సభ్యులు లేకపోయినా ఉన్నట్లు రికార్డ్స్ మెయింటేన్ చేయించి ప్రకృత వ్యవసాయం చేయకపోయినా చేస్తున్నట్లు చూపించి వారి సామాజిక వర్గం వారిని ప్రాజెక్ట్ మేనేజర్ అండతో ప్రాజెక్టు లోనికి తీసుకుంటున్నారు వారు పని చేసినా చేయకపోయినా వారి సామాజిక వర్గానికి పూర్తిగా గౌరవ వేతనం వేపిస్తూ మేము అడిగితే డిపిఎం నేను ఏది చెబితే అది వింటారు మీరు జీతాలు వేయించాలన్న తగ్గించాలన్న మిమ్మలను ఉద్యోగంలో తొలగించాలన్న నా చేతులలోనే ఉంది కాబట్టి నేను చెప్పినట్లు చేయాలి కావాలంటే చూడండి ఇప్పుడు నేను ఆఫీస్ లొ కొత్త పోస్ట్ పెట్టించుకుని జాయిన్ అయ్యాను అని మిమ్మల్ని బెదిరిస్తూ మా దగ్గర డబ్బులు తీసుకుని తాగి వచ్చి అసభ్యకరంగా మాట్లాడుతున్నాడు ఈ విషయం డిపిఎంకి తెలియపరిచినను ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు మాకు భయంగా ఉంది మమ్ములను వారి విషయాలపై చర్య తీసుకోవాలని కోరుచున్నాము కలెక్టర్ అయ్యా కులం పేరుతో అసభ్యకరంగా దూషిస్తున్న గంజి శ్రీకాంత్ పై చర్యలు తీసుకొని మాకు న్యాయం చేయాలని వేడుకుంటున్నామని అర్జీ రూపంలో తెలియజేశారు ఈ విషయంపై డిపిఎం షేక్ త్తర్ పాస్సేన్ వివరణ తమ కార్యాలయంలో కోరగా స్టేట్ నుండి టీము విచారణ జరుగుతుందని విచారణ పూర్తయిన తర్వాత తెలియజేస్తామని తెలిపారు

# రాజేంద్రపాలెం పి హెచ్ సి లో బాలికలకు హెచ్ పి వి వ్యాక్షన్

వైద్యాధికారి స్నేహలత రెడ్డి



**కొయ్యూరు అల్లూరి జిల్లా మార్చి 16 (అఖండ భూమి న్యూస్):** గర్భాశయ ముఖద్వారా క్యాన్సర్ నివారణకు 14 ఏళ్ల లోపు బాలికలు తప్పనిసరిగా హెచ్పీవీ వ్యాక్షన్ వేయించుకోవాలని రాజేంద్రపాలెం ప్రభుత్వ విద్యాధికారి స్నేహలతారెడ్డి తెలిపారు. సోమవారం రాజేంద్రపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బాలికలకు హెచ్ పి వి వ్యాక్సిన్ లు వేయడం జరిగిందని వైద్యాధికారి స్నేహలత రెడ్డి తెలిపారు ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ ప్రశాంత్ కుమార్ పిహెచ్ఎన్ భాగ్యవతి హెచ్.వీలు భూలోక, లక్ష్మి ఏఎన్ఎం లుతదితరులు పాల్గొన్నారు

# పేదరిక నిర్మూలన దృష్టిలో పెట్టుకొని ఉచిత వైద్య శిబిరం..!!

ముఖ్య అతిథిగా..!! నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త.జయసూర్య....!!




**నందికొట్కూరు మార్చి 16 (అఖండ భూమి న్యూస్):** నంద్యాల జిల్లా నందికొట్కూరు నియోజకవర్గం పాములపాడు మండలం బానకచర్ల గ్రామం ఆవుల.పుల్లారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా మరియు ఉదయానంద హాస్పిటల్స్ నంద్యాల వాళ్ళు ఏర్పాటు చేసిన గ్రోమోర్ గ్రామ్ కమ్యూనిటీ,ఆధ్వర్యంలో,ఉచిత మెడికల్ క్యాంప్ నిర్వహించిన బానకచర్ల గ్రామ సర్పంచ్ ఆవుల.జయసుధ ఆహ్వానం మేరకు నందికొట్కూరు శాసనసభ్యులు గిత్త.జయసూర్య ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించడం జరిగింది.ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదరిక నిర్మూలన దృష్టిలో పెట్టుకొని వైద్య సహాయం,పేదలకు ఆవుల.పుల్లారెడ్డి ట్రస్ట్‌ను ఏర్పాటు చేసి,సేవలందిస్తున్న వారికి నా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కన్వీనర్ రవీంద్రారెడ్డి,ఆవుల.నారాయణ రెడ్డి,క్లస్టర్ ఇంచార్జ్ హరినాథ్ రెడ్డి,వెంకటేశ్వర్ రావు,కన్వీనర్ లింగస్వామి గౌడ్,క్లస్టర్ ఇంచార్జ్ నారపు రెడ్డి,సొసైటీ చైర్మన్ గోవిందు,మూర్తుజావాలి,కాంత రెడ్డి,గజ్జెల.భాస్కర్ రెడ్డి,కృష్ణారెడ్డి,మల్లేశ్వర్ రెడ్డి,వరప్రసాద్,రుద్రవరం.సురేష్,కరీం బాష,వెంకటేశ్వర్ రెడ్డి,నరసింహుడు,అమర్నాథ్,జూటూరు రామస్వామి,తదితరులు పాల్గొన్నారు.

# సంత పాటదారులపై చర్యలు తీసుకోవాలి.

కోటి 25 లక్షల సొమ్మును రికవరీ చేయాలి.



**కర్నాకుల.మార్చి 16 (అఖండ భూమి న్యూస్):** తూర్పుగోదావరి జిల్లా గోకవరం మండలం గోకవరం పంచాయతీలో వారపుసంత పాటలు పాడుకున్న పాట దారులపై చర్యలు తీసుకొని, మొత్తం సొమ్మును రికవరీ చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం నాడు గోకవరం పంచాయతీ సెక్రటరీకి ఆంధ్రప్రదేశ్ రైతు కూలి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు వినతిపత్రం అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లి2020 నుంచి ఇప్పటివరకు గోకవరం సంతలో గేదెలు,మేకలు, కోళ్లు, నిత్యవసర,అత్యవసర దుకాణాల పేరుతో ప్రతి సంవత్సరం పంచాయతీ వారు పాటలు నిర్వహించడం జరుగుతుంది. ప్రతివారం పాటదారులు ఆసీల పేరుతో దుకాణదారుల దగ్గర నుంచి డబ్బును కట్టించుకుంటున్నారు.ఒకవేళ దుకాణదారుడు ఆ డబ్బు కట్టకపోతే దుకాణం వేయకుండా చేసి, వారి పొట్ట కొడుతున్నారని ఆయన తెలిపారు.కానీ పాటదారులు పంచాయతీ అధికారుల నిర్లక్ష్యంతో, రాజకీయ నాయకుల అండదండలతో ఇప్పటివరకు కోటి 25 లక్షలకు పైగా సొమ్ము పంచాయతీకి చెల్లించలేదంటే ఎంత నిర్లక్ష్య వైఖరి, ఎంత దోపిడీతనం కనబడుతుందో తెలుస్తుందని ఆయన విమర్శించారు. కోటి 25 లక్షల సొమ్మును చెల్లించకుండా, మరల పాటలు పెట్టడానికి చూస్తున్నారంటే పంచాయతీ వారికి ఏ విధంగా, ఎంత మొత్తంలో ముడుపులు అందుతున్నాయో ప్రజలు తెలుసుకోవాలని ఈ సందర్భంగా ఆయన తెలిపారు,తక్షణమే పాటదారులపై చర్యలు తీసుకొని, పంచాయతీకి రావలసిన సంత సొమ్ము కోటి 25 లక్షల రూపాయలను రికవరీ చేయాలని, బకాయిలు చెల్లించిన తర్వాతనే కొత్త పాటలు పెట్టాలని ఈ సందర్భంగా పంచాయతీ అధికారులకు తెలిపారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన హెచ్చరించా రు.

# గొలుగొండ మండలంలో ప్రశాంతంగా పదో తరగతి మొదటి రోజు పరీక్షలు

-పోలీసులు పర్యవేక్షణలో పరీక్ష కేంద్రాలు

- మూడు పరీక్ష కేంద్రాల్లో 608 మంది హాజరు, ఐదుగురు గైర్హాజరు- ఎంఈఓ సత్యనారాయణ





**గొలుగొండ మార్చి 16 (అఖండ భూమి న్యూస్):** గొలుగొండ మండలంలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గురుకుల పాఠశాల, చిడిగుమ్మల జెడ్పీ ఉన్నత పాఠశాల, ఏఎల్ పురం జెడ్పీ ఉన్నత పాఠశాలల్లో నిర్వహించిన పదో తరగతి మొదటి రోజు పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరిగాయి. పరీక్షలు రాయడానికి వచ్చిన విద్యార్థులు ఉదయం 8 గంటలకే పరీక్షా కేంద్రాలకు చేరుకున్నారు. పరీక్షా కేంద్రాల్లోకి వెళ్లే ముందు పోలీసులు విద్యార్థులను తనిఖీ చేసి అనుమతించారు. డా. బి.ఆర్. అంబేద్కర్ గురుకుల పాఠశాల కేంద్రంలో 249 మంది, ఏఎల్ పురం కేంద్రంలో 188 మంది, చిడిగుమ్మల కేంద్రంలో 171 మంది విద్యార్థులు పరీక్షలు రాశారు. మొత్తం 613 మంది విద్యార్థులు పరీక్షలు రాయాల్సి ఉండగా 608 మంది హాజరయ్యారని, ఐదుగురు గైర్హాజరయ్యారని మండల విద్యాశాఖాధికారి-1 సత్యనారాయణ తెలిపారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గొలుగొండ, కృష్ణదేవిపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని పరీక్షా కేంద్రాల వద్ద ఎస్సైలు పి. రామారావు, రిశ్వేశ్వరరావు ఆధ్వర్యంలో ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేశారు. పరీక్షా కేంద్రాల పరిసరాల్లో సెక్షన్ 144 అమల్లో ఉందని పోలీసులు తెలిపారు. ఎలాంటి సమస్యలు తలెత్తకుండా పోలీస్ సిబ్బందితో నిరంతర పర్యవేక్షణ కొనసాగిస్తున్నామని చెప్పారు.

# పరీక్ష కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు.

పరీక్ష కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు.

తుగ్గలి మండలంలో పరీక్షల నేపథ్యంలో అప్రమత్తమైన పోలీసులు.

పరీక్షల సమయంలో జిరాక్స్ సెంటర్లు మూసివేత -- గుంపులుగా నిలవొద్దని పోలీసుల హెచ్చరిక.

తుగ్గలి, జొన్నగిరి, పెండేకల్లు పరీక్ష కేంద్రాల వద్ద పోలీసుల పర్యవేక్షణ.

పరీక్షలు ప్రశాంతంగా జరగేందుకు ముందస్తు చర్యలు -- తుగ్గలి ఎస్ఐ జొన్నగిరి ఎస్సై ల ఆధ్వర్యంలో బందోబస్తు.



**తుగ్గలి మార్చి 16 (అఖండ భూమి న్యూస్):** మండలంలోని తుగ్గలి, జొన్నగిరి, పెండేకల్లు పరీక్ష కేంద్రాల వద్ద సోమవారం పోలీసులు కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎస్సై మల్లికార్జున మరియు నరేష్ ఆధ్వర్యంలో పోలీసులు పరీక్షా కేంద్రాల పరిసరాల్లో భద్రతా ఏర్పాట్లు చేపట్టి పరిస్థితిని పర్యవేక్షించారు. పరీక్షలు ప్రశాంతంగా, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా జరగేలా ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నారు. పరీక్ష కేంద్రాల సమీపంలో ఉన్న జిరాక్స్ సెంటర్లు తాత్కాలికంగా మూసివేయాలని యజమానులకు సూచించారు. అలాగే విద్యార్థులు మరియు వారి బంధువులు కేంద్రాల వద్ద గుంపులు గుంపులుగా చేరకూడదని పోలీసులు హెచ్చరించారు. పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు అందరూ పోలీసులకు సహకరించాలని అధికారులు కోరారు

# వ్యవసాయ పంచ సూత్రాలపై రైతులు అవగాహన కలిగి ఉండాలి-ఎంపీపీ తోట రవి.

ఏవో సుధా మాధురి ఆధ్వర్యంలో రైతన్నా మీకోసం వారోత్సవాలు




**కిర్లంపూడి, మార్చి 16 (అఖండ భూమి న్యూస్):** వ్యవసాయ పంచ సూత్రాలపై రైతులు అవగాహన కలిగి ఉండాలని కిర్లంపూడి ఎంపీపీ తోట రవి,వీరవరం సొసైటీ అధ్యక్షుడు తోట గాంధీ అన్నారు.కిర్లంపూడి మండలం వీరవరం గ్రామంలో మండల వ్యవసాయ శాఖ అధికారిణి నాగం సుధామాధురి ఆధ్వర్యంలో నిర్వహించిన రైతన్న మీకోసం వారోత్సవాల్లో భాగంగా వ్యవసాయ పంచ సూత్రాలపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఎంపీపీ తోటరవి,తోట గాంధీ ముఖ్యఅతిధులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎంపీపీ తోట రవి,తోట గాంధీ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రైతుల జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు,రైతులు ఆర్థిక స్థాయిలను శాశ్వతంగా మెరుగుపరచడానికి,వ్యవసాయ పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు వ్యవసాయ పంచ సూత్రాలను రూపొందించి,క్షేత్రస్థాయిలో చివరి లబ్ధిదారుని వరకు చేర్చాలని సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని ఎంతో ప్రతిష్టాత్మంగా నిర్వహిస్తున్నారన్నారు.రైతు సంక్షేమం కోసం నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.పంచ సూత్రాలకు సంబంధించిన కరపత్రాలను ఈ సందర్భంగా పంపిణీ చేశారు.భూపాలపట్నం గ్రామంలో నిర్వహించిన రైతన్నా మీకోసం కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు,భూపాలపట్నం గ్రామ సర్పంచ్ వీరంరెడ్డి కాశీబాబు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రభుత్వ నిర్వహిస్తున్నటువంటి కార్యక్రమాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు

# గ్యాస్ సిలిండర్ ధర పెరిగిన నేపధ్యంలో హోటల్ యజమానులు

తహసీల్దార్ కి వినతి పత్రం అందించారు.



**గోకవరం మార్చి 16 (అఖండ భూమి న్యూస్):** యుద్ధం కారణంగా గోకవరం రెస్టారెంట్ యజమానులందరూ కూడా కమర్షియల్ గ్యాస్ లేక ఇబ్బంది పడుతున్నారని మాకు కమర్షియల్ గ్యాస్ ఇప్పించాలని ఎమ్మార్వో ని కోరిన హోటల్ యజమానులు లేకపోతే వ్యాపారాలు మూసుకోవాల్సిన పని ఏర్పడుతుందని మమ్మల్ని నమ్ముకున్న కూలీలు రోడ్డున పడవలసి వస్తుందని వెంటనే సమస్యను పరిష్కరించవలసిందిగా ఎంఆర్ఓ వారిని కోరిన రెస్టారెంట్ యజమానులు??

# ఏటిగైరంపేటలో అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు

-వాసవి క్లబ్ ఆధ్వర్యంలో మజ్జిగ, పంపిణీ




**గొలుగొండ మార్చి 16 (అఖండ భూమి న్యూస్):** గొలుగొండ మండలం ఏటిగైరంపేట గ్రామంలో అమరజీవి పొట్టి శ్రీరాములు 125వ జయంతి వేడుకలను పురస్కరించుకుని ఏటిగైరంపేట రూరల్ వాసవి క్లబ్ మరియు వాసవి మాత వనిత క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం ఆయన చేసిన త్యాగాలను స్మరించుకుంటూ క్లబ్ సభ్యులు గ్రామస్తులకు సేవా కార్యక్రమాలు నిర్వహించారు.వేసవి ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకుని బాటసారులు మరియు స్థానిక ప్రజలకు ఉపశమనం కలిగించేలా మజ్జిగ, రస్నా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ప్రతినిధులు పరమేష్, స్వామి తదితరులు పాల్గొని శ్రీరాములు ఆశయాలను కొనియాడారు. మహనీయుల జయంతి వేడుకలను ఇలాంటి సామాజిక సేవా కార్యక్రమాలతో నిర్వహించడం అభినందనీయమని స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. వాసవి మాత వనిత క్లబ్ సభ్యులు కూడా పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## సాగునీటిని విడుదల చేసిన ప్రభుత్వ విప్ బీర్ల




**ఆలేరు మార్చి 16. (అఖండభూమి న్యూస్):** ఆలేరు నియోజకవర్గ రైతాంగ ప్రయోజనాలే ధ్యేయంగా నిరంతరం పనిచేస్తానని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే, యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీర్ల అయిలయ్య అన్నారు. ఆదివారం రాత్రి మల్లన్న సాగర్ రిజర్వాయర్ నుండి ఆలేరు నియోజకవర్గానికి నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని చెరువులు, కుంటలను నింపే ప్రక్రియలో భాగంగా బీర్ల అయిలయ్య, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ లు స్వయంగా మల్లన్న సాగర్‌ను సందర్శించి, ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం గేట్లను ఎత్తి నీటిని విడుదల చేశారు. ఆలేరు నియోజకవర్గంతో పాటు పొరుగున ఉన్న ఇతర నియోజకవర్గాల్లోని ఎండిపోయిన చెరువులను నింపడమే లక్ష్యంగా ఈ నీటి విడుదల జరిగిందని అన్నారు. నీటి విడుదల సందర్భంగా జల దేవతకు ఎమ్మెల్యేలు ప్రత్యేక పూజలు నిర్వహించి, నియోజకవర్గం సుభిక్షంగా ఉండాలని ప్రార్థించారు.? ఈ సందర్భంగా బీర్ల అయిలయ్య మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు, ఆలేరు నియోజకవర్గంలోని ప్రతి ఎకరాకు సాగునీరు అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం అని చెప్పారు. ఎండకాలంలో రైతాంగం ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో మల్లన్న సాగర్ నుండి చెరువులను నింపే కార్యక్రమాన్ని చేపట్టమని వివరించారు. ?గత ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్ల పెండింగ్‌లో ఉన్న పనులను పూర్తి చేసి, మన నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేస్తానని హామీ ఇచ్చారు.ఈ నీటి విడుదలతో నియోజకవర్గంలోని భూగర్భ జల మట్టం పెరగడంతో పాటు, వేలాది ఎకరాలకు సాగునీరు అందుతుందని ఆశా భావం వ్యక్తం చేశారు. రైతులు ఈ నీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ?ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నీటిపారుదల శాఖ అధికారులు, నియోజకవర్గ రైతులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.....

## ముఖ్యమంత్రికి పుష్పగుచ్చం అందించి, స్వాగతం పలికిన బీర్ల



**ఆలేరు మార్చి 16. (అఖండభూమి న్యూస్):** తెలంగాణ రాష్ట్ర 8వ శాసనసభ సమావేశాలకు హాజరైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే, యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, శాసనసభ వ్యవహారాల కమిటీ సభ్యులు బీర్ల అయిలయ్య సోమవారం నాడు పుష్పగుచ్చం అందజేసి, సమావేశాలకు స్వాగతం పలికారు. అనంతరం జాతీయగీత ఆలాపన ఆలపించిన తదుపరి నిర్వహించిన గవర్నర్ ప్రసంగంలో పాల్గొన్నారు.....

## సరికొత్త రికార్డు నమోదు చేసిన విద్యుత్తు సంస్థలు

**హైదరాబాద్ మార్చి 16. (అఖండభూమి న్యూస్):** విద్యుత్ వినియోగంలో తెలంగాణ రాష్ట్రం సరికొత్త రికార్డు నమోదు చేసింది. ఒక్కరోజే 341.08 మిలియన్ యూనిట్ల విద్యుత్ సరఫరా, 18.228 మెగావాట్ల గరిష్ట డిమాండ్ ను విజయవంతంగా తట్టుకున్న విద్యుత్ సంస్థలు గత రికార్డులను అధిగమించి, విద్యుత్ వినియోగం ఉన్నప్పటికీ ఇలాంటి సమస్యలు తలెత్తకుండా అందించడం గొప్ప విషయమని ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఈ సందర్భంగా ఆయన విద్యుత్తు సిబ్బందిని అభినందించారు....

## అపర్ణ సైబర్ కమ్యూన్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు..

మహిళా సాధకులకు సన్మానం..




**రంగారెడ్డి మార్చి 16 (అఖండ భూమి న్యూస్):** అపర్ణ సైబర్ కమ్యూన్‌లో ఒక గొప్ప అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను నల్లగండ్లలో నిర్వహించారు,వేడుకలు నివాసితులు, ప్రముఖులు. వివిధ రంగాల నుండి స్ఫూర్తిదాయకమైన మహిళా సాధకులను ఒకచోట చేర్చి మహిళదినోత్సవ వేడుకలు నిర్వహించారు.ఈ వేడుకను టీమ్ ఏక్తా మే శక్తి వ్యవస్థాపక సభ్యులు ప్రబీన్ బర్ధన్.వినితా సింగ్. స్నిగ్ధ ద్వివేది అపర్ణ సైబర్ కమ్యూన్ ఎం.సీ సభ్యులు ఆకాష్ అగర్వాల్,ఏసిఎన్ నారాయణ, ప్రమోద్ అగర్వాల్. మెహుల్ వోరాతో కలిసి నిర్వహించారు.గౌరవ అతిథులుగా డాక్టర్ సంగీతా రెడ్డి జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్, అపోలో ఎంటర్‌ప్రైజ్ డాక్టర్ శిల్పా రెడ్డి.తెలంగాణ మహిళామోర్చా అధ్యక్షురాలు పద్మ. మేరీ సలోమి. సరోజరెడ్డిలు వేడుకలలో ప్రముఖ ప్రత్యేక అతిథులు హాజరయ్యారు.సుధాకర్ గండే, రష్మి నాయక్, నమితా ప్రసాద్ ఉన్నారు. ఈ కార్యక్రమంలో విభిన్న వృత్తిపరమైన నేపథ్యాల నుండి వచ్చిన ప్రముఖ మహిళా సాధకులను సత్కరించడం,వారి విజయాలను గుర్తించడం సమాజంలోని ఇతర మహిళలకు స్ఫూర్తిని అందించారు.కాంటినెంటల్ హాస్పిటల్స్. అపర్ణ సైబర్ కమ్యూన్ యొక్క నివాసితుల సంఘం యొక్క ఉదారమైన మద్దతుతో ఈ కార్యక్రమం నిర్వహించారు,సంయుక్తంగా వేడుకను బహుమతి చేశారు.

## అగ్ని ప్రమాదాల నివారణపై విద్యార్థులకు అవగాహన కల్పించిన అధికారులు....




**ఆలేరు మార్చి 16. (అఖండభూమి న్యూస్):** అగ్ని ప్రమాదాల నివారణ కోసం తీసుకోవాల్సిన చర్యలను సోమవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని కొలనుపాక పి ఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా అగ్ని ప్రమాదాలపై ప్రదర్శన పూర్వక అవగాహనను విద్యార్థులకు కల్పించారు. అగ్ని ప్రమాదాలను నివారించడం ఎలా, ప్రమాదాల నుండి కాపాడుకునే పద్ధతులను ప్రదర్శించి, అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆకుల వేణుగోపాల్, అగ్నిమాపక అధికారి అబ్దుల్ హమీద్, సిబ్బంది మల్లికార్జున్, హరీష్ రెడ్డి, కరుణాకర్, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు...

## మాజీ ఎమ్మెల్యే బిక్షమయ్యను కలిసిన సర్పంచ్ ఉమాదేవి



**బొమ్మలరామారం మార్చి 16. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా తుమ్మల రామారం సర్పంచ్ కట్ట ఉమాదేవి శ్రీకాంత్ గౌడ్ సోమవారం నాడు గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షు లు వెంకటేష్, మాజీ సింగల్ బండ చైర్మన్ బాల నరసయ్య, మాజీ ఎంపీటీసీ సభ్యులు రామప్రసాద్ తో కలిసి హైదరాబాదులోని ఆలేరు మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బూడిద బిక్షమయ్య గౌడ్ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన గ్రామపంచాయతీ పలకవర్గ సభ్యులను శాలువాలతో సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు.....

## శరీరంలోని 'ప్లాస్టిక్'కు చెక్ పెట్టే చింతపండు....!

టేక్సస్ లోని,టార్లేటన్ స్టేట్ యూనివార్సిటీ పరిశోధనలు...!




**వలిగొండ మార్చి 16. ప్రతినిధి కల్లెం బాలకృష్ణ( అఖండ భూమి న్యూస్ ) :** మన రోజువారీ వంటల్లో వాడుకునే చింతపండు గురించి ఓ అద్భుతమైన విషయం వెలుగులోకి వచ్చింది! శరీరంలో పేరుకుపోయిన 'మైక్రో ప్లాస్టిక్' (సూక్ష్మ ప్లాస్టిక్) కణాలను బయటకు పంపడంలో చింతపండు అద్భుతంగా పనిచేస్తుందని తాజా పరిశోధనల్లో తేలింది.

**దీని గురించి పూర్తి వివరాలు చూస్తే.**

కంటికి కనిపించనంత చిన్నగా ఉండే ప్లాస్టిక్ కణాలనే 'మైక్రో ప్లాస్టిక్స్' అంటారు. ఇవి మనం పీల్చే గాలి, తాగే నీరు ద్వారా శరీరంలోకి వెళ్లిపోతున్నాయి. ఇవి ఎంత డేంజర్ అంటే. మన రక్తం, అవయవాలు, చివరికి మెదడులో కూడా పేరుకుపోతున్నాయి. వీటిని సహజంగా బయటకు పంపడం శరీరానికి చాలా కష్టం. దీనివల్ల భవిష్యత్తులో తీవ్రమైన ఆరోగ్య సమస్యలు వస్తాయి. టెక్సాస్ లోని 'టార్లెటన్ స్టేట్ యూనివర్సిటీ' పరిశోధకులు దీనిపై ఓ ప్రయోగం చేశారు. చింతపండు మరియు చింత గింజల్లో ఉండే కొన్ని సహజసిద్ధమైన సమ్మేళనాలకు (ఌశీఎజూశీబఅంం).. ఈ మైక్రో ప్లాస్టిక్స్ కణాలను బంధించి, వాటిని శరీరంలోని వ్యర్థాల ద్వారా (విసర్జన ప్రక్రియలో) బయటకు పంపే శక్తి ఉందని వారు గుర్తించారు.పరిశోధకులు కొంతమందికి చింతపండు సారాన్ని (వఞ్తీఖ్ఫ్) ఇచ్చి పరీక్షించారు. అలా చింతపండు తీసుకున్న వారి శరీరంలోని వ్యర్థాల ద్వారా, చాలా ఎక్కువ మొత్తంలో మైక్రో ప్లాస్టిక్స్ బయటకు పోయినట్లు గుర్తించారు. మనం రెగ్యులర్ గా వాడే ఈ చింతపండు.. మనకు తెలియకుండానే శరీరంలో చేరిపోతున్న ప్లాస్టిక్ మహమ్మారికి ఓ న్యాచురల్ మెడిసిన్ లా పనిచేస్తుంది మన పూర్వీకులు,ప్రతి వంటలో చింతపండు ఎక్కువగా వాడెవరు....

## ప్రజావాణిలో 114 దరఖాస్తులు...

అదనపు కలెక్టర్ లోకల్ బాడి మధుమోహన్..



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; మార్చి 16 (అఖండ భూమి న్యూస్):** ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం కలెక్టరేట్‌లోని 25వ నంబర్ హాల్‌లో ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమంలో లోకల్ బాడీ అదనపు కలెక్టర్ మధుమోహన్ పాల్గొని దరఖాస్తుదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన దరఖాస్తుదారుల నుండి వచ్చిన వినతిపత్రాలను స్వీకరించి, సంబంధిత శాఖల అధికారులకు అందజేశారు. ప్రజల సమస్యలపై అధికారులు తక్షణమే స్పందించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. శాఖల వారీగా దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. ఈ సందర్భంగా ప్రజావాణి కార్యక్రమంలో వివిధ శాఖలకు సంబంధించిన దరఖాస్తులు 114 వచ్చాయని , అధికారులు తక్షణమే స్పందించి పరిష్కరించాలని ఆదేశించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో సీఈఓ చందర్,ార్శీ, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి బియ్యం అందజేసిన బీర్ల ఫౌండేషన్



**మోటకొండూర్ మార్చి 16. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూర్ మండలంలోని ఆరెగూడెం గ్రామానికి చెందిన గాజగాని రవి పితృమూర్తి సిద్దయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, బీర్ల ఐలయ్య సతీమణి, బీర్ల ఫౌండేషన్ చైర్మన్ బీర్ల అనిత సోమవారం నాడు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వారా మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి, మనోధైర్యం కల్పించారు. అనంతరం బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పేరబోయిన దివ్య మకర జ్యోతి కార్తీక్, ఉప సర్పంచ్ కొల్లూరి లత నాగరాజు, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఉపాధ్యక్షులు పేరబోయిన చంద్రయ్య, నాయకులు కొల్లూరి సంజీవ, కార్యదర్శి బొల్లా వెంకటేష్, మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు కొల్లూరి ఆంజనేయులు, మోట కొండూరు మండల సోషల్ మీడియా నాయకులు కొల్లూరి హరిబాబు, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు భాస్కర్, మారబోయిన పద్మ పాండు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పేరబోయిన శ్రీనివాస్, కొల్లూరి మహేందర్, పేరబోయిన కరుణాకర్, శంకర్, కొల్లూరి జానీ ప్రసాద్, పేరబోయిన పద్మనాభం, గాదేగాని మనీ, జస్వంత్, గ్రామ పుర ప్రముఖులు గాదెగాని మాణిక్యం, మృతుని కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు....

## పెండింగ్ ఫీజులను విడుదల చేయాలని కోరుతూ టిఎల్ఎఫ్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేత

ఫీజు బకాయలు రాకపోతే చాక్ డౌన్ చేస్తాం..

టిఎల్ఎఫ్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ బాలు..




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; మార్చి 16 (అఖండ భూమి న్యూస్):** తెలంగాణ లెక్చరర్ల ఫోరం టిఎల్ఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న ఫీజు బకాయిలను విడుదల చేయాలని కోరుతూ ప్రజావాణిలో వినతి పత్రాన్ని సోమవారం అందించారు.ఈ సందర్భంగా టిఎల్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ బాలు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 8 వేల కోట్ల రూపాయల ఫీజు బకాయిలు పెండింగ్లో ఉండడం వలన వివిధ కళాశాలలో పనిచేస్తున్న అధ్యాపకులు వేతనాలు సరిగా పొందక తీవ్ర ఇబ్బందులకు ఎదుర్కోవడం జరుగుతుందని, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే స్పందించి పెండింగ్ ఫీజు బకాయిలను విడుదల చేసి అధ్యాపకులకు,విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. టిఆర్ఎస్ ప్రభుత్వం అనుసరించిన విధానాలనే కాంగ్రెస్ పార్టీ అనుసరిస్తుందని, ఈ ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న గతంలో చెప్పినట్లుగా పెండింగ్ బకాయిలను విడుదల చేసి చిత్తశుద్ధిని చాటుకోవాలని అన్నారు,ఫీజు బకాయిలను విడుదల చేయకపోతే రాబోయే రోజుల్లో అధ్యాపకులు అందరం కలిసి చాక్ డౌన్ నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు సురేష్,బాల్ రెడ్డి,ప్రభాకర్,మురళి,నరేష్ కుమార్,మోహన్,భాస్కర్, మహిపాల్,సయ్యద్,శ్రీనివాస్, అఖిల్,సతీష్ కుమార్,రాజేష్ అంజయ్య,నర్సింలు,దేవరాజ్ అధ్యాపక బృందం పాల్గొనడం జరిగింది.

## గ్యాస్ సిలిండర్ల పెంపు నిర్ణయాన్ని వెంటనే ఒక సంపాదించుకోవాలి.

భువనగిరి ఎంపీ చామల డిమాండ్....




**ఆలేరు మార్చి 16. (అఖండభూమి న్యూస్):** పశ్చిమ ఆసియా దేశాలలో యుద్ధం సాకుతో కేంద్రంలోని బిజెపి సంకీర్ణ ప్రభుత్వానికి సారథ్యం వహిస్తున్న నరేంద్ర మోడీ ప్రభుత్వం వంటగ్యాస్ ధరల పెంపు నిర్ణయం మూలిగే నక్కపై తాటికాయ పడ్డ చందంగా ఉందని భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. సోమవారం నాడు న్యూఢిల్లీలో గల పార్లమెంటు ఆవరణలో ప్రతిపక్ష పార్టీల ఎంపీలు చేస్తున్న నిరసన కార్యక్రమంలో ఆయన కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకురాలు, ఎంపీ ప్రియాంక గాంధీ తో కలిసి పాల్గొని మాట్లాడుతూ దేశాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తున్నామని గొప్పలు చెబుతున్న నరేంద్ర మోడీ ప్రభుత్వం దేశంలో ఎల్పిజి గ్యాస్ కు కొలత లేదు అని చెబుతూనే వంట గ్యాస్ ధరల పెంపు నిర్ణయం ప్రజలను వంచించడానికి ఆరోపించారు. పెంచిన వంట గ్యాస్ ధరలను వెంటనే తగ్గించకుంటే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రతిపక్ష పార్టీల ఎంపీలు, తదితరులు పాల్గొన్నారు......

## మహబూబ్‌నగర్ చెరువుల ఆక్రమణలపై జాయింట్ విచారణకు ఆదేశాలు

ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్లలో అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకోవాలి

చెరువులను కాపాడకపోతే భూగర్భ జలాలపై తీవ్ర ప్రభావం మెట్టుకాడి శ్రీనివాసులు ముదిరాజ్




**మహబూబ్‌నగర్, మార్చి 16 (అఖండ భూమి న్యూస్):** మహబూబ్‌నగర్ పట్టణం మరియు పరిసర విలీన గ్రామాల్లో ఉన్న చెరువులు, కుంటలను రక్షించాలని తెలంగాణ బీసీ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు మెట్టుకాడి శ్రీనివాసులు ముదిరాజ్ జిల్లా పరిపాలనను కోరారు. చెరువుల పరిరక్షణకు తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తూ జిల్లా పరిపాలనకు వినతిపత్రం సమర్పించారు. చెరువుల ఫుల్ ట్యాంక్ లెవల్ (ఎఫ్‌టీఎల్) మరియు బఫర్ జోన్ పరిధిలో జరుగుతున్న అక్రమ ఆక్రమణలు, నిర్మాణాలు, చెత్త మరియు మురుగు నీరు పారబోసడం వంటి సమస్యలను వినతిపత్రంలో ప్రస్తావించారు. మహబూబ్‌నగర్ పట్టణంలో గతంలో నీటి వనరులకు ప్రధాన ఆధారంగా ఉన్న చెరువులు ప్రస్తుతం ఆక్రమణలతో తమ అసలు రూపాన్ని కోల్పోతున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. చెరువుల పరిధిలో అనధికార నిర్మాణాలు పెరుగుతుండటంతో నీటి నిల్వ సామర్థ్యం తగ్గిపోతుందని, వర్షాకాలంలో వరద ముప్పు కూడా పెరిగే అవకాశం ఉందని పేర్కొన్నారు.

**జాయింట్ ఎంక్వైరీకి కలెక్టర్ హామీ**

ఈ అంశంపై స్పందించిన జిల్లా కలెక్టర్ సంబంధిత రెవెన్యూ, సాగునీటి, మున్సిపల్ శాఖల అధికారులతో కలిసి సంయుక్త విచారణ నిర్వహించాలని ఆదేశించారు. చెరువుల అసలు సరిహద్దులను గుర్తించి ఆక్రమణలపై పూర్తి స్థాయి నివేదిక తయారు చేసి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అవసరమైతే అక్రమ నిర్మాణాలను తొలగించేందుకు చర్యలు చేపడతామని కూడా స్పష్టం చేశారు.

**చెరువులు భూగర్భ జలాలకు జీవనాడి**

ఈ సందర్భంగా మెట్టుకాడి శ్రీనివాసులు ముదిరాజ్ మాట్లాడుతూ చెరువులు గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లో భూగర్భ జలాల పెంపుకు ముఖ్యమైన వనరులని తెలిపారు. సాగునీటి అవసరాలు తీర్చడమే కాకుండా వరద నియంత్రణలో కూడా చెరువులు కీలక పాత్ర పోషిస్తాయని చెప్పారు. రైతులు, మత్స్యకారులు మరియు అనేక వర్గాల ప్రజల జీవనాధారం చెరువులపై ఆధారపడి ఉందని పేర్కొన్నారు. చెరువుల పాత సరిహద్దులను ఖచ్చితంగా గుర్తించి ఎఫ్‌టీఎల్ మరియు బఫర్ జోన్ ప్రాంతాలను పరిరక్షించాల్సిన అవసరం ఉందన్నారు. ఇందుకోసం నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ సహాయంతో ఉపగ్రహ మ్యాపింగ్ నిర్వహించి చెరువుల అసలు విస్తీర్ణాన్ని నిర్ధారించాలని జిల్లా పరిపాలనను కోరారు. ఇలా చేయడం ద్వారా ఆక్రమణలను స్పష్టంగా గుర్తించి తొలగించే అవకాశం ఉంటుందని తెలిపారు.

అలాగే చెరువుల్లో చెత్త, మురుగు నీరు చేరకుండా తగిన చర్యలు తీసుకోవాలని, చెరువుల పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచేందుకు మున్సిపల్ అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. చెరువులను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని ప్రజల్లో అవగాహన కల్పించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కందమూరి బ్రహ్మయ్య, కార్పొరేటర్ మేఘ్యానాయక్, బీసీ మహాసభ జిల్లా అధ్యక్షుడు మెట్టుకాడి ప్రభాకర్ ముదిరాజ్, గోనెల రాములు తదితరులు పాల్గొన్నారు.

## న్యాయ సేవలను గ్రామీణ స్థాయికి విస్తరించాలి

-- జిల్లా ప్రిన్సిపాల్ జడ్జి ఎన్. ప్రేమలత




**మహబూబ్‌నగర్, మార్చి 16 (అఖండ భూమి న్యూస్):** పేద ప్రజలకు న్యాయం సులభంగా అందేలా న్యాయ సేవలను గ్రామీణ స్థాయికి విస్తరించాల్సిన అవసరం ఉందని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రిన్సిపాల్ జడ్జి ఎన్. ప్రేమలత పేర్కొన్నారు. పారా లీగల్ వాలంటీర్లు గ్రామాల్లో చట్ట అవగాహన పెంపొందిస్తూ ప్రజలకు న్యాయం చేరేలా కృషి చేయాలని సూచించారు. సోమవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో పారా లీగల్ వాలంటీర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి డి. ఇందిర అధ్యక్షత వహించారు. కార్యక్రమాన్ని ప్రారంభించిన జిల్లా జడ్జి ఎన్. ప్రేమలత మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో పేదలకు న్యాయం సరైన విధంగా అందడం లేదని అనేక నివేదికలు వెల్లడిస్తున్నాయని తెలిపారు. అలాంటి పరిస్థితుల్లో పారా లీగల్ వాలంటీర్లు కీలక పాత్ర పోషించి ప్రజలకు న్యాయ సేవలు చేరేలా పని చేయాలని అన్నారు. జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న లీగల్ ఎయిడ్ క్లినిక్‌లు, వ్యవసాయ న్యాయ సహాయ కేంద్రాలు, చైల్డ్ ఫ్రెండ్లీ కమిటీలు ద్వారా అందుతున్న సేవలను మరింత విస్తరించాలని సూచించారు. గ్రామాల్లో తలెత్తే చిన్న చిన్న వివాదాలను ప్రారంభ దశలోనే పరిష్కరించేలా పారా లీగల్ వాలంటీర్లు ముందుండాలని, సమస్యలను ఇరువురి నుంచి తెలుసుకొని చట్టబద్ధంగా పరిష్కారం చూపే దిశగా కృషి చేయాలని పేర్కొన్నారు. న్యాయ సేవల సంస్థ అందిస్తున్న శిక్షణ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకొని సామాన్య ప్రజలకు న్యాయం చేరువ చేయాలని సూచించారు. ప్రజలకు చట్టపరమైన అవగాహన పెంపొందించడం ద్వారా సమాజంలో న్యాయం స్థిరపడుతుందని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి డి. ఇందిర మాట్లాడుతూ న్యాయ సేవ సంస్థల చట్టం, పారా లీగల్ వాలంటీర్లు చేపట్టాల్సిన కార్యక్రమాలు, బాధ్యతలపై వివరించారు. కార్యక్రమంలో డీసీపీఓ నర్మద, సహాయ కార్మికాధికారి అల్తాఫ్, న్యాయవాదులు కృష్ణ, కార్తీక్, జేజేబి సభ్యురాలు ఎస్తేర్ గ్రేస్, సామాజిక కార్యకర్త చంద్రశేఖర్, సీనియర్ పారా లీగల్ వాలంటీర్ శివన్నలు వివిధ చట్టాలపై అవగాహన కల్పించారు.

## గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలపై చర్చ

శ్రీలంక కార్మిక సంఘ ప్రతినిధుల పర్యటనతో ప్రత్యేక సమావేశం

మల్టీపర్పస్ వర్కర్స్‌కు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్



**మహబూబ్‌నగర్, మార్చి 16 (అఖండ భూమి న్యూస్):** తెలంగాణ గ్రామ పంచాయతీ మల్టీపర్పస్ వర్కర్స్ యూనియన్ (టీజీఎంవీయూ) ఆధ్వర్యంలో మహబూబ్‌నగర్ జిల్లా గండీడ్ మండలం కొమురెల్లి--కొమిరెడ్డిపల్లి గ్రామపంచాయతీలో మండల స్థాయి గ్రామపంచాయతీ మల్టీపర్పస్ వర్కర్స్ సమావేశం నిర్వహించారు. గ్రామీణ ప్రాంతాల్లో పంచాయతీరాజ్ వ్యవస్థలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలు, పని పరిస్థితులు, సౌకర్యాలు, ఉద్యోగ భద్రత వంటి అంశాలపై ఈ సమావేశంలో విస్తృతంగా చర్చించారు. సమావేశానికి టీవీవీయూ రాష్ట్ర మహిళా కార్యదర్శి శ్రీమతి వెంకటేశ్వరమ్మ, టీజీఎంవీయూ రాష్ట్ర అధ్యక్షుడు మట్టగళ్ల వెంకటయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి. నాగన్న, జిల్లా కార్యదర్శి బద్దుల రాజు, గొర్రెల పెంపకదారుల యూనియన్ రాష్ట్ర కార్యదర్శి శ్రీమతి దన్నారం స్వాతి, తెలంగాణ వ్యవసాయ వృత్తిదారుల యూనియన్ కార్యదర్శి శ్రీమతి జ్యోతి పాల్గొని కార్మికులను ఉద్దేశించి మాట్లాడారు. నాయకులు మాట్లాడుతూ గ్రామపంచాయతీ మల్టీపర్పస్ వర్కర్స్ గ్రామీణాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నప్పటికీ వారికి తగిన వేతనాలు, పని సౌకర్యాలు, ఉద్యోగ భద్రత ఇంకా పూర్తిస్థాయిలో లభించడం లేదన్నారు. ప్రభుత్వం కార్మికుల సమస్యలను గుర్తించి తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా శ్రీలంక దేశానికి చెందిన "షాపింగ్ కాంప్లెక్స్ ఎంప్లాయిస్ యూనియన్" ప్రతినిధుల బృందం కూడా పాల్గొని గ్రామీణ ప్రాంత కార్మికుల పరిస్థితులను తెలుసుకున్నారు. నేషనల్ అలయన్స్ ఆఫ్ అగ్రికల్చర్ అల్లైడ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మార్చి 12న భారత్ పర్యటనకు వచ్చిన ఈ బృందం మార్చి 13, 14 తేదీల్లో హైదరాబాద్‌లో కార్మిక సంఘాల నాయకులతో సమావేశాలు, వర్క్‌షాప్‌లు నిర్వహించినట్లు తెలిపారు. అలాగే హైటెక్ సిటీ ఫైనాన్షియల్ జిల్లాలోని ఐకియా, రత్నదీప్ వంటి పెద్ద షాపింగ్ మాల్స్‌లో పనిచేస్తున్న కార్మికులను కలిసి వారి సమస్యలను తెలుసుకున్నట్లు వివరించారు. గ్రామీణ ప్రాంతాల్లో పనిచేస్తున్న పంచాయతీ కార్మికుల స్థితిగతులు, పని వాతావరణం, సామాజిక భద్రత అంశాలను తెలుసుకునేందుకు గండీడ్ మండలం కొమిరెడ్డిపల్లి గ్రామపంచాయతీలో ఈ సమావేశం నిర్వహించినట్లు నాయకులు తెలిపారు. కార్యక్రమంలో వివిధ గ్రామాల నుంచి కేశవులు, నరసమ్మ, చిన్నమ్మ, కేశమ్మ, శ్రీశైలం, రాములు తదితరులు పాల్గొన్నారు.

అఖండ భూమి

మంగళవారం 17- 03 - 2026

## సకాలంలో ఇంటి పన్నులను వసూలు చేసి, గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలి

స్థానిక సంస్థల అదన కలెక్టర్ భాస్కరరావు....



**ఆలేరు మార్చి 16. (అఖండభూమి న్యూస్):** మార్చి 31లోపు ఇంటి పన్నులను వసూలును పూర్తి చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు అధికారులను ఆదేశించారు. సోమవారంనాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని కొలనుపాక గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కార్యాలయ నిర్వహణ, రికార్డుల నిర్వహణ విధానాన్ని పరిశీలించారు. సిబ్బంది హాజరు వివరాలను తనిఖీ చేశారు. గ్రామ ప్రజలకు సమయానికి సేవలు అందించే విధంగా పనిచేయాలని సూచించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీల అభివృద్ధికి ఇంటి పన్ను వసూలు ఎంతో ముఖ్యమని చెప్పారు. గ్రామంలోని ప్రతి ఇంటి నుంచి పన్ను వసూలును మార్చి 31లోపు వంద శాతం పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. గడువులోపు పన్నులు వసూలు పూర్తి చేయకపోతే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. గ్రామ పంచాయతీ అభివృద్ధి పనులు సమర్థవంతంగా కొనసాగాలంటే ఆదాయ వనరులు పెరగడం అవసరమని పేర్కొన్నారు. అనంతరం గ్రామంలోని నర్సరీలను సందర్శించాలని అధికారులకు సూచించారు. గ్రామాల్లో మొక్కల పెంపకం, వాటి సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తెలిపారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఎక్కువ సంఖ్యలో మొక్కలు పెంచి, గ్రామాల్లో నాటే కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ప్రతి రోజు పాఠశాలలను సందర్శించి, విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించాలని అధికారులకు ఆదేశించారు. భోజనం రుచికరంగా, పరిశుభ్రంగా ఉందా లేదా అనే విషయాలను స్వయంగా పరిశీలించాలని తెలిపారు. పిల్లలకు పోషకాహారంతో కూడిన భోజనం అందేలా చూడటం చాలా అవసరమని పేర్కొన్నారు. విద్యార్థుల ఆరోగ్యం, చదువు అభివృద్ధికి ఇది ఎంతో ఉపయోగకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎం.పి.ఓ కిషన్, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బహుజన సాహితి ఉత్తమ అవార్డు అందుకున్న కమ్మదనం మాజి సర్పంచ్ కుమ్మరి గూడెం నర్సింహా



**రంగారెడ్డి మార్చి 16 (అఖండ భూమి న్యూస్):** గ్రామాల్లో ప్రజా సంక్షేమం,రైతుల కోసం నిత్యం కృషి చేయడంతోనే బహుజన సాహిత్య అకాడమీ ఉత్తమ అవార్డు రావడం జరిగిందని,అందులో భాగంగానే అవార్డును అందజేసినట్లు కమ్మదనం గ్రామ మాజి సర్పంచ్ కుమ్మరి గూడ నర్సింలు తెలిపారు.సోమవారం సర్పంచ్ తిరుపతిలో బీఎస్పి జాతీయ అధ్యక్షుడు నల్లా రాధాకృష్ణ,డాక్టర్ యూ.సుబ్రహ్మణ్యం చేతుల మీదుగా ఉత్తమ బహుజన సాహితీ అకాడమీ నేషనల్ అవార్డును కమ్మదనం మాజి సర్పంచ్ కుమ్మరి గూడెం నర్సింలు అందుకున్నారు.ఈ సందర్భంగా నర్సింహా మాట్లాడుతూ గ్రామంలో సర్పంచ్ గా ఉన్నప్పుడు రైతులకు,ప్రజలకు ఎన్నో రకాల సేవా కార్యక్రమాలు నిర్వహించడం వల్లనే అవార్డు రావడం సంతోషంగా ఉందన్నారు...

## పారిశుధ్య కార్మికులు ఆరోగ్యంగా ఉండాలి.

సర్పంచ్ స్వప్న భూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికులకు ఆరోగ్య పరీక్షలు.



**రంగారెడ్డి మార్చి 16 (అఖండ భూమి న్యూస్):** పారిశుధ్య కార్మికుల ఆరోగ్యంగా ఉంటేనే గ్రామానికి మరిన్ని సేవలు చేస్తారని,వారు బాగుంటేనే గ్రామం బాగుటుందని,వారిని సన్మానించడం మన బాధ్యత అన్నారు గ్రామ సర్పంచ్ బుర్రి స్వప్న భూపాల్ రెడ్డి ప్రజాపాలన,ప్రగతి ప్రణాళిక కార్యాచరణ 99 రోజుల ప్రణాళికలో భాగంగా సోమవారం మండలంలోని పోమాల్ పల్లి గ్రామంలో సర్పంచ్ బుర్రి స్వప్న భూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీలో విధులు నిర్వహిస్తున్న పారిశుధ్య కార్మికులను ఘనంగా పాలకవర్గంతో కలసి ఆరోగ్య పరీక్షలు నిర్వహించి,వారికి డిసెంబర్,జనవరి,ఫిబ్రవరి నెలలకు సంబదించిన మూడు నెలల జీతాలను అందజేశారు.అనంతరం కార్మికులకు బూట్లను,నూతన దుస్తులను అందజేశారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు అనుమగళ్ళ రాములమ్మ బాలయ్య,చాకలి అనిత కృష్ణ, నిదురం వరలక్ష్మి రోషయ్య యాదవ్,నిదురం జంగయ్య యాదవ్,గ్రామ కార్యదర్శి ధనుంజయ్,ఏఎన్ ఎమ్.కృష్ణవేణి,ఆశా కార్యకర్త పద్మ,సుజాత,పర్వీన్, తదితరులు పాల్గొన్నారు

## రుద్రవెల్లి మూసి బ్రిడ్జి నిర్మాణం కోసం రాష్ట్ర బడ్జెట్లో నిధులు కేటాయించాలి...

సిపిఎం జిల్లా నాయకులు కోమటిరెడ్డి డిమాండ్...



**బీబీనగర్ మార్చి 16. (అఖండభూమి న్యూస్):** దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న రుద్రవెల్లి మూసి బ్రిడ్జి నిర్మాణం కోసం ప్రస్తుతం జరుగుతున్న రాష్ట్ర బడ్జెట్ సమావేశాలలోని ప్రభుత్వం నిదురి కేటాయించి, బ్రిడ్జి నిర్మాణం కోసం చర్యలు తీసుకోవాలని సిపిఎం జిల్లా నాయకులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ తాసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తాసిల్దార్ భగత్ కు సిపిఎం ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పనులు చేపట్టి అర్ధాంతరంగా వదిలేసిన మూసి బ్రిడ్జి నిర్మాణం పనులు పూర్తిచేసేందుకు అధికారంలోకి కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి మూడవ బడ్జెట్ ప్రవేశపెడుతున్న, నేటికీ చర్యలు తీసుకోకపోవడం బాధాకరమైన అన్నారు. హైదరాబాదులో వేదికపాటి వర్షాలు పడితే చాలు బీబీనగర్ మండలం నుండి భూదాన్ పోచంపల్లికి వెళ్లేందుకు రాకపోకలు బంద్ అవుతున్నాయని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ప్రధాన రహదారి బంద్ కావడంతో చుట్టూ తిరిగి గమ్యస్థానానికి చేరుకోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల రవాణా సౌకర్యార్థం తక్షణమే బ్రిడ్జి నిర్మాణం కోసం నిధులు కేటాయించి, మూసి బ్రిడ్జి నిర్మాణ పనులను పూర్తి చేసి, ఈ ప్రాంత ప్రజల అవసరం తీర్చాలని ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక ఎమ్మెల్యే, ఎంపీలు బ్రిడ్జి నిర్మాణ బాధ్యతలను తీసుకొని, ప్రభుత్వంపై వత్తిరి తీసుకువచ్చి, నిధులు కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బండారు శ్రావణ్ కుమార్, నాయకులు లోక దాసు, పవన్, కుమ్మరి మణికంఠ, తదితరులు పాల్గొన్నారు....

## రైతులకు వెన్నుపోట్లు..రాహుల్ గాంధీకి వెయ్యి కోట్లు

అమరవీరుల స్థూపం వద్ద నిరసనలో పాల్గొన్న ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి



**రంగారెడ్డి, మార్చి 16 (అఖండ భూమి న్యూస్):** అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలలో భాగంగా సోమవారం అమరవీరుల స్థూపం వద్ద బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాజీ మంత్రి హరీష్ రావు ఆధ్వర్యంలో నిరసన తెలిపారు.ఈ నిరసన కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా ఎమ్మెల్సీలు పాల్గొన్న ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి,ఎమ్మెల్యేలతో కలసి నిరసన ధర్నా చేశారు.ఈ సందర్భంగా రైతులకు వెన్నుపోట్లు రాహుల్ గాంధీకి వెయ్యి కోట్లు అంటూ అంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై ఆగ్రహం వ్యక్తం చేశారు.

## గొంగిడిని కలిసిన సర్పంచ్ కట్ట....



**బొమ్మలరామారం మార్చి 16.(అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం గ్రామ సర్పంచ్ కట్ట ఉమాదేవి శ్రీకాంత్ గౌడ్ నేతృత్వంలో గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు హైదరాబాద్ లోని ఆలేరు మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జి గొంగిడి సునీత, మాజీ డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డిలను వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సర్పంచ్, పాలకవర్గానికి వారు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు వెంకటేష్ గౌడ్, సింగిల్ విండో చైర్మన్ గూదే బాలనరసింహ, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు , తదితరులు పాల్గొన్నారు.....

# కార్మిక ప్రయోజనాలను, కార్మిక చట్టాలను, హక్కులను హరింపజేసే నూతన లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలి

లేబర్ కోట్లను అమలు చేయమని శాసనసభలో ప్రభుత్వం తీర్మానం చేయాలి....

ఐఎఫ్టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జనార్ధన్...






**భువనగిరి మార్చి 16. (అఖండభూమి న్యూస్):** కార్మిక వర్గ ప్రయోజనాలకు ఏమాత్రం ఉపయోగపడని నూతన లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలని ఐఎఫ్టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు రాచకొండ జనార్ధన్ డిమాండ్ చేశారు. సోమవారం నాడు ఐ ఎఫ్ టి యు జాతీయ కమిటీ పిలుపుమేరకు యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం ముందు ఐఎఫ్టియు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ కార్మికుల శ్రమను యాజమాన్యాలు యదేచ్ఛగా దోపిడి చేయడానికి ఉపయోగపడే నాలుగు కార్మిక వ్యతిరేక కోడ్లను ఏప్రిల్ ఒకటి నుండి అమలుకు చర్యలు తీసుకోవద్దని అన్నారు. వెంటనే లేబర్ కోడ్ల అమలు నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని, లేకుంటే బిజెపి పతనం తప్పదని హెచ్చరించారు. బిజెపి ప్రభుత్వం ప్రజా ప్రయోజనాల కోసం ఎప్పుడూ ఆలోచించడం లేదని ఆరోపించారు. రైతులకు మేలు చేస్తామని చెప్పి మూడు రైతు చట్టాలను తీసుకువస్తే, రైతాంగం తిప్పికొట్టిన విషయాన్ని ఈ సందర్భంగా ప్రస్తావించారు. బిజెపి సంకీర్ణ ప్రభుత్వానికి సారధ్యం వహిస్తున్న నరేంద్ర మోడీ ప్రభుత్వం రైతు చట్టాలను వెనక్కి తీసుకోక తప్పలేదని అన్నారు. కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న చట్టాలను, హక్కులను కాల రాయడాన్ని కార్మిక వర్గం తీవ్రంగా ప్రకటించాలని పిలుపునిచ్చారు. ఐఎఫ్టి జిల్లా అధ్యక్షులు పద్మ సుదర్శన్, కార్యదర్శి గడ్డం నాగరాజులు మాట్లాడుతూ కార్మికులకు నష్టదాయకమైన నాలుగు లేబర్ కోడ్ల ద్వారా కార్మికుల శ్రమను చట్టబద్ధంగా, ఎదురులేకుండా దోచుకోవడానికి ఉపయోగపడతాయి తప్ప, కార్మికుల సంక్షేమం కోసం ఎంత మాత్రం కావని చెప్పారు. వేతనాలు పెంచాలని, సమాన పనికి సమాన వేతనం, శాశ్వత ఉద్యోగాలు, మెరుగైన వేతనాలు, సౌకర్యాలు లేకుండా చేయడమే లేబర్ కోడ్ల ద్వారా ప్రభుత్వాల, యాజమాన్యాల ప్రధాన ఉద్దేశం అని తెలిపారు. నాలుగు లేబర్ కోడ్లను ఎట్టి పరిస్థితుల్లో కూడా అమలు చేయకుండా ఐఎఫ్టియు పెద్ద ఎత్తున పోరాడుతుందని అన్నారు. ఐఎఫ్టియు ఆధ్వర్యంలో ఐక్య ఉద్యమాలను నిర్మించి, కార్మిక వర్గాన్ని చైతన్యవంతం చేసి, పాలక ప్రభుత్వాల కుట్రలను తిప్పికొట్టేందుకు నిరంతరం పనిచేస్తామని హామీ ఇచ్చారు. ఆందోళన కార్యక్రమం అనంతరం కలెక్టర్ కార్యాలయంలో ఏవో కు వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు అనుబంధ కార్మిక సంఘాల నాయకులు కల్లపు చంద్రయ్య, బూసే శ్రీశైలం, బుగ్గ నరసింహులు, కొంగరి సాయిరాం, పి వై ఎల్ జిల్లా కోశాధికారి పగడాల శివ, బీబీనగర్ నరసింహులు, సుంచు అంజయ్య, కడకంచి అంజయ్య, బీరయ్య, ఊరడి రామచంద్రు, పోతగల్ల నరసింహులు, గోరుగంటి ముత్యాలు, బండి సిద్ధులు, మోద్దుల మహేందర్, కోయ బాబు, జూకంటి చంద్రయ్య, కొజ్జిగ వీరయ్య, పోతగల్ల బాలయ్య, పి సుధాకర్, శ్రీను, తదితరులు పాల్గొన్నారు....

# శొంఠి సర్వరోగ నివారిణి....!

మహా ఓషది....!

**వలిగొండ మార్చి 16. ప్రతినిధి కల్లెం బాలకృష్ణ( అఖండ భూమి న్యూస్) :** అల్లం పై పొట్టు ని తీసేసి సున్నపుతేటలో ముంచి ఎండబెడితే శొంఠి గా మారుతుంది. శొంఠిని సంస్కృతంలో మహా ఓషది , విశ్వభేషజాం అని కూడా అంటారు. ఈ భూమి మీద అతి విలువైన, అనేక రోగాలను ధ్వంసం చేయగల మహా మహా మూలికలలో ఈ శొంఠి అనేది ఒకటి. దీనిలోని అపూర్వమైన గుణాలను తెలుసుకున్న మన మహర్షులు దీని శక్తికి ఆశ్చర్యపోయి దీనికి మహా ఓషది అని అర్థం వచ్చేటట్లుగా విశ్వభేజనం అని నామకరణం చేశారు. ప్రతి గృహిణీ శొంఠి ప్రయోజనాలని తెలుసుకుని ఉంటే తన కుటుంబ సభ్యులకు వచ్చే అనేక చిన్న చిన్న అనారోగ్య సమస్యలకు తానే పరిష్కరించగలుగుతుంది. దీనిని లోనికి వాడిన తర్వాత ఇది శరీరం అంతా వ్యాపించి ప్రతి అవయవాన్ని మృదువుగా, లోపరహితంగా చేయడానికి తోడ్పడుతుంది శొంఠి మానవునిలో జీవనశక్తిని ( వ్యాధినిరోధక శక్తి) వృద్ధి చేస్తుంది. శొంఠి కడుపు ఉబ్బరాన్ని, గ్యాస్ ని తగ్గిస్తుంది. శొంఠి” మూత్రపిండ రోగాలను తగ్గిస్తుంది. శొంఠి పురుషులకు వీర్యవృద్ధి చేస్తుంది. శొంఠి శ్వాశ రోగాలను, ఉదరశూలాలను, దగ్గులను, హృదయ రోగములను, బోదకాలను, వాత రోగములను తగ్గిస్తుంది.శొంఠి ఉదరములో గ్యాస్ ఎక్కువైనపుడు గుండెలో నొప్పి వస్తుంది. ఈ సమస్య కోసం పావు చెంచా శొంఠిపొడిని ఒక చెంచా తేనెతో కలిపి సేవిస్తూ ఉంటే గ్యాస్ తగ్గిపోయి గుండెనొప్పి కూడా తగ్గుతుంది.దోరగా వేయించిన లిశొంఠి” పొడిని మేక పాలతో కలిపి సేవిస్తే విష జ్వరాలు తగ్గిపోతాయి. ఒకవైపు తలనొప్పి వచ్చేవారు శొంఠిని నీటితో కలిపి మెత్తగా నూరి నుదుటిపైన పట్టు వేస్తే ఆ నొప్పి తగ్గుతుంది. జాయింట్లలో వాపు (ఆమవాతము) వచ్చి విపరీతమైన నొప్పి తో బాధపడే వారు దోరగా వేయించిన శొంఠి పొడి అరచెంచా మోతాదు గా చెరకు రసంలో కలిపి సేవిస్తూ ఉంటే ఈ సమస్య తొందరగా తగ్గుతుంది. అదేవిధంగా శొంఠి పొడిని తిప్పతీగ సమూల రసం పావుకప్పులో కలిపి సేవిస్తూ ఉంటే దీర్ఘకాలిక ఆమవాత సమస్య తగ్గిపోతుంది. కొంతమందికి పొట్ట మందగించి ఆకలి కాకుండా ఉంటుంది. అలాంటి వారు దోరగా వేయించిన “శొంఠిలి 50గ్రా, పాతబెల్లం 100గ్రా కలిపి మెత్తగా దంచి నిలువ ఉంచుకుని రోజూ రెండుపూటలా 5గ్రా మోతాదుతో సేవిస్తూ వస్తే మందాగ్ని హరించిపోయి మంచి ఆకలి పుడుతుంది. ఎక్కిళ్ళు ఎక్కువగా వచ్చే వాళ్ళు పావుచెంచా శొంఠిపొడి , పావు చెంచా కరక్కాయ పొడి రెండింటిని కలిపి ఒక కప్పు వేడినీటిలో వేసి రెండుపూటలా సేవిస్తూ ఉంటే దగ్గు,దమ్ము, ఎక్కిళ్ళు అన్ని తగ్గిపోతాయి. రక్తక్షీణత వల్ల వచ్చే పాండు రోగాలకు శొంఠిని నున్నని రాతి మీద అరగదీసిన గంధము 10గ్రా తీసుకుని దానిని 50గ్రా ఆవు నెయ్యిలో వేసి నెయ్యిని కరగబెట్టి దించి ఆ నెయ్యిని రోజు ఆహారంలో వాడుతూ ఉంటే పాండురోగము తగ్గి రక్తము వృద్ధి చెందును. పక్షవాతం ఉన్నవారు దోరగా వేయించిన శొంఠిపొడి, సైన్ధవ లవణం పొడి రోజూ మూడుపూటలా గోరు వెచ్చని నీటిలో గాని, తేనెతో గానీ కలిపి ఆహారం తర్వాత తీసుకుంటూ ఉంటే క్రమంగా పక్షవాతం తగ్గుముఖం పడుతుంది. మూత్రం కష్టంగా వచ్చేవారికి శొంఠి పొడి, సైన్ధవ లవణం కలిపి తీసుకుని పల్లెరుకాయలతో కాచిన ఒక కప్పు కషాయంలో కలిపి రోజూ రెండుపూటలా సేవిస్తూ ఉంటే మూత్రం ధారాళంగా వస్తుంది. నడుం నొప్పి ఉన్నవాళ్లు రోజు రాత్రిపూట నిద్రపోయేముందు చిటికెడు శొంఠి ని ఒక చెంచా వంటాముదంతో కలిపి తాగుతూవుంటే నడుము నొప్పి, పక్కటెముకల నొప్పి, ఉదరశూల తగ్గిపోతాయి....





# మండు వేసవిలో చల్లని కబురు.. వచ్చే 6 రోజులు తెలంగాణలో వర్షాలు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; మార్చి 16 (అఖండ భూమి న్యూస్);** మండు వేసవిలో తెలంగాణకు హైదరాబాద్ వాతావరణశాఖ చల్లని కబురు చెప్పింది. రాష్ట్రంలో రానున్న 6 రోజుల పాటు వర్షాలు కురుస్తాయని చెప్పారు. పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు నేటి నుంచి ఈనెల 21 మధ్య కురుస్తాయని వాతావరణశాఖ అధికారులు వెల్లడించారు. నేడు ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, హైదరాబాద్, నల్గొండ, మెదక్, కరీంనగర్ జిల్లాల్లో వర్షాలు మొదలు మంగళ, బుధవారాల్లో ఉత్తర తెలంగాణ జిల్లాల్లో మరికొన్ని చోట్లకు విస్తరిస్తాయని తెలిపారు. ఈ మేరకు రాష్ట్రవ్యాప్తంగా ఎల్లో హెచ్చరికలు జారీ చేశారు. 10సెం.మీ లోపు వర్షం కురిసే అవకాశం ఉందని చెప్పారు. మహారాష్ట్ర నుంచి కర్ణాటక మీదుగా తమిళనాడు వరకు ఒక ద్రోణి కొనసాగుతోందని దాని ఫలితంగానే వర్షాలు కురుస్తున్నాయని చెప్పారు. ఈనెల 21 వరకు రాష్ట్రంలో ఎండల తీవ్రత కాస్త తక్కువగానే ఉంటుందని అధికారులు చెబుతున్నారు. కాగా, ఇప్పటికే తెలంగాణలోని పలు జిల్లాల్లో వర్షాలు కురుస్తున్నాయి. ఆదివారం ఉదయం నుంచే వాతావరణం చల్లబడింది. హైదరాబాద్ సహా పలు జిల్లాల్లో వర్షాలు కురిశాయి. ఇన్నాళ్లు తీవ్ర ఉక్కపోతతో అల్లాడిన ప్రజలకు ఈ వానలు ఉపశమనం కలిగించాయి.

ఎండలకు కాస్త బ్రేక్..

ఈసారి తెలంగాణలో విభిన్న వాతావరణ పరిస్థితులు నెలకొన్నాయి. సాధారణంగా మార్చి మట్టదటి వారం నుంచి ఎండల తీవ్రత ఎక్కువగా ఉంటుంది. కానీ ఈసారి మాత్రం ఫిబ్రవరి రెండో వారం నుంచే భానుడి భగభగలు మట్నదలయ్యాయి. మార్చి మట్నదటి నాటికి చాలా జిల్లాల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలకు చేరుకున్నాయి. దీంతో ప్రజలు అల్లాడిపోతున్నారు. ఉదయం 8 గంటల నుంచి సూర్యుడు సుర్రుమంటున్నాయి. మధ్యాహ్నం అయితే చాలా హైదరాబాద్ నగరంతో పాటు జిల్లా కేంద్రాలు, పట్టణాల్లో వాహనాల రాకపోకలు లేక నిర్మానుష్యంగా మారుతున్నాయి. ఇక పగలు ఎండల తీవ్రత ఎక్కువగా ఉంటుండగా.. రాత్రి అయితే చాలు తీవ్రమైన ఉక్కపోత ప్రజల్ని ఇబ్బందులకు గురి చేస్తోంది. దీంతో ప్రజలు ఏసీలు, కూలర్లు వాడుతుండగా.. రాష్ట్రంలో ఎన్నడూ లేని విధంగా విద్యుత్ వినియోగం నమోదైంది. ప్రస్తుతం 6 రోజుల పాటు వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ వెల్లడించటంతో ప్రజలకు కాస్త ఉపశమనం లభించినట్లయింది.

## కురుమ కార్పొరేషన్ ఏర్పాటు చేసి, నిధులు కేటాయించాలి

కురుమ సంఘం డిమాండ్...




**హైదరాబాద్ మార్చి 16.(అఖండభూమి న్యూస్):** ప్రస్తుతం జరుగుతున్న శాసనసభ బడ్జెట్ సమావేశాలలో ప్రభుత్వం కురుమ సామాజిక వర్గానికి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి, నిధులు కేటాయించాలని తెలంగాణ రాష్ట్ర కురుమ సంఘం నాయకులు, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జి దయ్యాల శ్రీనివాస్ కురుమ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం నాడు ఆయన అఖండ భూమి న్యూస్ ప్రతినిధితో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 45 లక్షల జనాభా కలిగిన కురుమ సామాజిక వర్గానికి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి, నిధులు విడుదల చేయడం ద్వారా ప్రభుత్వం సముచిత స్థానం కల్పించినట్లు అవుతుందని అన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రవేశపెట్టనున్న బడ్జెట్లో కురుమల అభివృద్ధి కోసం ప్రత్యేక కార్యచరణ రూపొందించి, అమలు చేసేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. కాంగ్రెస్ పార్టీలో పనిచేస్తున్న కురుమ సామాజిక వర్గానికి చెందిన వారికి కాంగ్రెస్ పార్టీ, ప్రభుత్వ, నామినేటెడ్ పదవులలో సమచిత స్థానం కల్పించాలని డిమాండ్ చేశారు....

## బ్రాహ్మణ వర్గానికి ఎమ్మెల్యే సామెల్ క్షమాపణ




**హైదరాబాద్ మార్చి 16. (అఖండభూమి న్యూస్):** ఆదివారం నాడు హైదరాబాదులోని గాంధీభవన్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో తాను చేసిన వ్యాఖ్యలను పూర్తిగా ఉపసంహరించుకుంటున్నానని పొంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ అన్నారు. సోమవారం నాడు ఆయన ఏర్పాటు చేస్తే విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బ్రాహ్మణ సమాజంపై తాను చేసిన వ్యాఖ్యల పట్ల ఆయన విచారం వ్యక్తం చేశారు. ఆ వ్యాఖ్యలు పూర్తిగా తన వ్యక్తిగతమని, పొరపాటున దొర్లిన మాటలే తప్ప ఎవరిని కించపరచాలని ఉద్దేశం తనకు లేదని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. తన వ్యాఖ్యల పట్ల బ్రాహ్మణ సమాజం మనోభావాలు దెబ్బతింటే, దేశరత్తుగా క్షమాపణ కోరుతున్నట్లు ప్రకటించారు. అన్ని వర్గాల పట్ల తనకు సముచిత గౌరవం ఉన్నదని, ఈ విషయాన్ని ఇంతటితో వదిలేయాలని కోరారు..

## బలమైన సాక్ష్యాలతో నిందితులకు కఠిన శిక్షలు

పోక్సో, రాబరీ, అత్యాచార కేసుల్లో దర్యాప్తు ఫలితం

కృషి చేసిన పోలీసు అధికారులు, న్యాయవాదులకు ఎస్పీ సన్మానం



**మహబూబ్‌నగర్, మార్చి 16 (అఖండ భూమి న్యూస్ ):** జిల్లాలో నమోదైన మూడు పోక్సో కేసులు, ఒక రాబరీ కేసు, ఒక అత్యాచార కేసులో నిందితులకు కోర్టు ద్వారా కఠిన శిక్షలు పడేలా బలమైన సాక్ష్యాధారాలు సమర్పించి విజయవంతంగా దర్యాప్తు పూర్తి చేసిన అధికారులు, పోలీసు సిబ్బందిని జిల్లా ఎస్పీ డి. జానకి, ఐపీఎస్ అభినందించారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో వారిని శాలువా కప్పి ప్రశంసా పత్రాలతో సన్మానించారు. మూడు పోక్సో కేసుల్లో కఠిన శిక్షలుపోక్సో చట్టం కింద నమోదైన మూడు కేసుల్లో ఒక కేసులో నిందితుడికి జీవిత ఖైదు కఠిన కారాగార శిక్ష విధించగా, మరో కేసులో 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష విధించారు. మరో కేసులో ఒక సంవత్సరం జైలు శిక్ష విధిస్తూ కోర్టు తీర్పు వెలువరించింది. అదేవిధంగా రాబరీ, అత్యాచార కేసుల్లో కూడా నిందితులకు శిక్షలు పడేలా పోలీసులు సమర్పించిన సాక్ష్యాలు కీలకంగా నిలిచాయి.పోలీస్ -- న్యాయశాఖ సమన్వయంతో విజయం ఈ సందర్భంగా ఎస్పీ డి. జానకి మాట్లాడుతూ కేసుల దర్యాప్తులో పోలీసులు సేకరించిన బలమైన సాక్ష్యాధారాలు, న్యాయశాఖ అధికారుల సమర్థమైన వాదనలు నిందితులకు కఠిన శిక్షలు పడటానికి దోహదపడ్డాయని తెలిపారు. బాధితులకు త్వరితగతిన న్యాయం జరిగేలా పోలీస్, న్యాయశాఖలు పరస్పర సమన్వయంతో పనిచేయడం అత్యంత అవసరమని పేర్కొన్నారు.కృషి చేసిన అధికారులకు ప్రశంసలుఈ సందర్భంగా అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ కిరణ్ కుమార్ రెడ్డి, స్పెషల్ పీపీ ఎం. జాన్, అసిస్టెంట్ పీపీ విశ్వరేఖలను ఎస్పీ సన్మానించారు. అలాగే కేసుల దర్యాప్తులో కృషి చేసిన ఏఎస్ఐలు బాలకృష్ణ, నర్సిములు, హెడ్ కానిస్టేబుల్ రాములు, పీసీలు కృష్ణ, రహీం, శంకర్, యాదయ్య, రాజేశ్వర్, నర్సింలు, విజయకుమార్ మరియు హోంగార్డ్ నరసింహులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎన్‌బి రత్నం, డీసీఆర్‌బీ డీఎస్పీ డి. రమణారెడ్డి, డీసీఆర్‌బీ ఇన్స్పెక్టర్ నర్సింలు, పోలీసు న్యాయ సలహాదారు విశ్వేశ్వర్‌తో పాటు ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ఇంటిపై బిజెపి దాడి హేయనీయం

ప్రజాస్వామిక విలువలను అపహాస్యం చేస్తున్న బిజెపి....

కాంగ్రెస్ నాయకుల వెల్లడి....

**ఆలేరు మార్చి 16. (అఖండభూమి న్యూస్):** హైదరాబాదులోని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ నివాసం పై బిజెపి కార్యకర్తలు దాడి చేయడం సిగ్గుచేటని కాంగ్రెస్ నాయకులు అన్నారు. సోమవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ దళిత సామాజిక వర్గానికి చెందిన ఎమ్మెల్యే నివాసంపై మతతత్వవాదులు దాడి చేయడం మాయని మచ్చగా అభివర్ణించారు. ఎమ్మెల్యే సామెల్ ఏ వర్గాన్ని, ఏ ఒక్కరిని కించపరిచే విధంగా మాట్లాడలేదని అన్నారు. తాను ప్రసంగిస్తున్న సమయంలో అనుకోకుండా వచ్చిన మాటను ఉద్దేశపూర్వకంగా చిత్రీకరించేందుకు బిజెపి ప్రయత్నం చేయడం దురదృష్టకరమని అన్నారు. ఆదివారం నాడు గాంధీ భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆ విషయంపై పూర్తిగా వివరించిన బిజెపి నాయకులు ఒక దళిత ఎమ్మెల్యే ఇంటిపై దౌర్జన్యంగా, కుల, మతాలను రెచ్చగొడుతూ, దళితులపై దాడులు చేయడం సమంజసం కాదని అన్నారు. ఇప్పటికైనా వారి పద్ధతి మార్చుకోవాలని సూచించారు.

